# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక



సంపుటి :13 సంచిక :6 గురువారం 10-9-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


## నన్ను జైల్లో పెట్టగలిగారు..
## కానీ నా స్థైర్యాన్ని
# దెబ్బతీయలేకపోయారు

- ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్
- ప్రజల మద్దతుతో 2024 ఎన్నికల్లో నిజం గెలిచిందన్న టీడీపీ అధినేత
- మూడేళ్ల క్రితం తన అరెస్టును గుర్తు చేసుకున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరుతో కార్యక్రమాల నిర్వహణ
- తెలుగు జాతిని నంబర్ ఒన్ చేయడమే తన లక్ష్యమని పునరుద్ఘాటన



**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** "ప్రజల కోసం నిలబడితే ప్రజలు మన వెంట నిలబడతారు, నిజం కోసం నిలబడితే నిజమే మనల్ని నిలబెడుతుంది. ఇదే నా నమ్మకం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు అన్నారు. మూడేళ్ల క్రితం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనను అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆనాటి పరిణామం తనలో విశ్వాసాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు.
వారి రాక్షస చర్యకు నేను కుంగిపోలేదు, లొంగిపోలేదన్న సీఎం చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో ఏ తప్పు చేయని తనను కుట్రపూరితంగా అరెస్టు చేసి, 53 రోజుల పాటు జైల్లో నిర్బంధించారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు. వారి రాక్షస చర్యకు నేను కుంగిపోలేదు, లొంగిపోలేదు. దీనికి కారణం నాకు లభించిన ప్రజా మద్దతు" అని ఆయన తెలిపారు. ఆ క్లిష్ట పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం కోసం నిలబడిన తెలుగు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు చూపిన సంఘీభావం తన జీవితంలో మరువలేనిదని అన్నారు. తనను నిర్బంధించినా, దేశ విదేశాల్లో తన కోసం ప్రజలు ఎత్తిన గొంతును నొక్కలేకపోయారని చంద్రబాబు పేర్కొన్నారు.
2024 ఎన్నికల్లో నిజం గెలిచింది.. 2024 ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తమ మద్దతును మరింత బలంగా చాటారని చంద్రబాబు అన్నారు. కక్షసాధింపు రాజకీయాలను ఓడించి, నిజాన్ని గెలిపించి రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను తనకు అప్పగించారని తెలిపారు. ఆనాటి పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల కోసం మరింత కష్టపడాలనే సంకల్పాన్ని బలపరిచిందని వివరించారు.తెలుగు జాతిని నంబర్ ఒన్ చేయాలనే తన కలను నిజం చేస్తానన్న చంద్రబాబుఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలందరి సహకారంతో తెలుగు జాతిని నంబర్ ఒన్ చేయాలనే తన కలను నిజం చేసి తీరుతానని చంద్రబాబు మాట ఇచ్చారు



02

## టిబెట్‌లో మళ్లీ
# భూకంపం

- నేపాల్‌లో పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
- 5.3 తీవ్రతతో భూకంపం
- 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
- నష్టం వివరాలు ఇంకా వెల్లడి కాలేదు
- భారత భూకంప పరిశోధన కేంద్రం ప్రకారం తీవ్రత 5.0
- గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం
- అప్పట్లో 5.1గా నమోదైన భూకంప తీవ్రత
- 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- వరుస భూకంపాలతో టిబెట్, నేపాల్‌లో ఆందోళన



## బీజేపీ గెలుపును
# ఎవరూ ఆపలేరు


- ఇక ఫుల్ ఫోకస్ తెలంగాణపైనే..
- తెలంగాణలో అధికారంలోకి వస్తాం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**హైదారాబాద్,**
తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఈ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే బీజేపీ అధిష్ఠానం దృష్టి పూర్తిగా తెలంగాణపైనే ఉంటుందని, రాష్ట్రాన్ని దక్కించుకోవడమే తదుపరి లక్ష్యమని వెల్లడించారు. భద్రాచలంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తలు, నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -మిగతా 2 లో

# ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం...

- ఉత్తరాంధ్రలో మూడు రోజులు వర్షాలు
- ఉత్తరాంధ్రకు వర్ష సూచన..
- రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం
- పిడుగులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచన

02





## ప్రశ్నలకు బదులివ్వలేకనే
# సస్పెన్షన్

- మైకులు ఆపినా ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పోరాటం ఆగదు
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో హిట్లర్ నియంతృత్వ పోకడలు
- నిర్బంధం పెరిగితే తిరుగుబాటే
- కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారానికి తెలంగాణ ప్రజలే బుద్ధి చెప్తారు
- బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు

**హైదరాబాద్,**
శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులపై వేటు వేయడం అంటే ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేయడం కాదని, తెలంగాణ ప్రజలగొంతు నొకడమేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టీ హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు అంటే ప్రతిపక్షాన్ని వేధించడం, టార్గెట్ చేయడం కాదని, ప్రజల సమస్యలపై లోతుగా చర్చించి పరిష్కారం చూపడం అని బుధవారం -మిగతా 2 లో


## తెలంగాణలో కర్ణాటక
# రూల్స్!

### సోషల్ మీడియాతో యుద్ధానికి సర్కారు సన్నద్ధం

- అసత్యాల కట్టడికి కొత్తగా ఫేక్‌న్యూస్ యాక్ట్
- కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులకు సన్నాహాలు
- తప్పుడు ప్రచారం చేస్తే ఏడేండ్ల జైలు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షల జరిమానా

**హైదరాబాద్,**
తెలంగాణ ప్రభుత్వం సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాల కట్టడికి కర్ణాటక తరహాలో మిస్ ఇన్ఫర్మేషన్ అండ్ ఫేక్ న్యూస్ యాక్ట్‌ను తెలంగాణలో అమలుకు చర్యలు వేగవంతం చేయనున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఫేక్ ప్రచారానికి అడ్డుకట్ట వేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న మిస్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ అమలుకు అధికార యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఇదివరకే ఈ బిల్లును రాష్ట్ర కేబినెట్ ముందు ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఇకపై సోషల్ మీడియా వేదికగా నకిలీ -మిగతా 2 లో



# తీవ్రమైన 'జల' యుద్ధం


- ఐదు ఇరాన్ చమురు ట్యాంకర్లపై అమెరికా దాడులు
- ప్రతీకారంగా జోర్డాన్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- అమెరికా నౌకపై బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిన టెహ్రాన్
- అమెరికా దాడిలో ఓ చమురు నౌక నీటిలో మునక
- జోర్డాన్‌పై 20 బాలిస్టిక్ క్షిపణులతో ఇరాన్ దాడి
- 18 క్షిపణులను కూల్చివేశామని జోర్డాన్ వెల్లడి
- బహెరెన్, కువైట్ సమీపంలోని ట్యాంకర్లకు ఇరాన్ హెచ్చరిక
- ఘర్షణలతో బ్యారెల్ చమురు ధర 100 డాలర్లు దాటింది
- ఇరాన్ దాడులకు ప్రతిసారీ ప్రతీకారం తప్పదన్న అమెరికా
- మధ్యప్రాచ్యంలో ముదిరిన అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతలు

02

# డిఫెన్స్‌పై భారత్ ఫోకస్!

- పుతిన్‌తో మోదీ భేటీలో రక్షణ సహకారమే కీలక ఎజెండా
- రేపు భారత్‌కు రానున్న రష్యా అధ్యక్షుడు పుతిన్
- బ్రిక్స్ సమావేశానికి ముందే మోదీతో కీలక భేటీ
- ఎస్-400 వ్యవస్థల అదనపు కొనుగోలుపై చర్చ
- సు-57 ఐదో తరం యుద్ధ విమానాలపై ఇరుదేశాధినేతల చర్చ
- బ్రహ్మోస్ క్షిపణుల ఆధునీకరణపైనా చర్చించే అవకాశం
- సైనిక, సాంకేతిక సహకారంపై ప్రధానంగా దృష్టి
- సు-57 సాంకేతికతను భారత్‌కు అందించేందుకు రష్యా సిద్ధం
- రక్షణ చర్చలకు పుతిన్ రాకతో అంతర్జాతీయంగా పెరిగిన ఆసక్తి
- బ్రిక్స్ కంటే మోదీ-పుతిన్ భేటీపైనే అంతర్జాతీయ ఫోకస్

02



# తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు.. బుక్‌లెట్ విడుదల

- శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు
- నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు
- సెప్టెంబర్‌లో సాలకట్ల, -అక్టోబర్‌లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు
- ఉత్సవాల షెడ్యూల్ బుక్‌లెట్ ఆవిష్కరించిన టీటీడీ
- తిరుమల అన్నమయ్య భవనంలో విడుదల చేసిన ఛైర్మన్ బీఆర్ నాయుడు
- ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటన

05



# టిబెట్‌లో మళ్లీ భూకంపం..



-నేపాల్‌లో పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
-5.3 తీవ్రతతో భూకంపం
-35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
-భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
-నష్టం వివరాలు ఇంకా వెల్లడి కాలేదు
-భారత భూకంప పరిశోధన కేంద్రం ప్రకారం తీవ్రత 5.0
-గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం
-అప్పట్లో 5.1గా నమోదైన భూకంప తీవ్రత
-10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
-వరుస భూకంపాలతో టిబెట్, నేపాల్‌లో ఆందోళన

టిబెట్ లో బుధవారం భారీ భూకంపం సంభవించింది. దీని ప్రభావంతో పొరుగు దేశమైన నేపాల్ లోనూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రిక్టర్ స్కేలు పై ఈ భూకంప తీవ్రత 5.3 గా నమోదైంది. యూరోపియన్-మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ వెల్లడించింది. భూ అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు ఈ సంస్థ పేర్కొన్నది.కాగా భారత జాతీయ భూకంప పరిశోధన కేంద్రం మాత్రం భూకంప తీవ్రతను 5.0 గా నిర్ధారించింది. టిబెట్‌లో సంభవించిన ఈ భూకంపం కారణంగా నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో, భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భూకంపం వల్ల సంభవించిన ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన అధికారిక వివరాలు ఇంకా వెలువడాల్సి ఉంది. గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం సంభవించింది. అప్పట్లో దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదైందని, భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.

# బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు

(మొదటి తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఒక కాంగ్రెస్ మంత్రి ఢిల్లీకి అక్రమ మార్గాల్లో మూటలు పంపుతున్నారని, గతంలో కేసీఆర్ పాలనలోనూ అదే మంత్రి బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని బండి సంజయ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఇస్తున్న ఉచిత సన్న బియ్యం, ఇళ్ల పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తమ సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. గతంలో రజాకార్ల పాలనను తలపించిన కేసీఆర్ సర్కార్ మెడలు వంచింది బీజేపీయేనని గుర్తుచేశారు. “నాపై 109 అక్రమ కేసులు నమోదు చేసినా నేనెప్పుడూ వెనకడుగు వేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలి. పోలీసు కేసులకు అస్సలు భయపడాల్సిన అవసరం లేదు” అని భరోసా ఇచ్చారు. దేశాన్ని సుదీర్ఘకాలం ఏలిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కేవలం నాలుగు రాష్ట్రాలకే పరిమితమైందని, తెలంగాణలో కూడా ఆ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# ప్రశ్నలకు బదులివ్వలేకనే సస్పెన్షన్

(మొదటి తరువాయి)

విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మూడు రోజులుగా సాగుతున్న సమావేశాల్లో ఒక ప్రజా సమస్యపైనైనా సమగ్ర చర్చ జరిగిందా? ఏ ఒక ప్రభుత్వ విధానంపైనైనా స్పష్టత ఇచ్చారా? అని ప్రశ్నించారు.

సభలో తమ గొంతు వినిపించాలంటూ వేల మంది వినతులు

అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని తెలిసి రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజలు ఎన్నో ఆశలతో తమను కలిసి వందలాది వినతిపత్రాలు అందజేశారని హరీశ్‌రావు వెల్లడించారు. తమ బాధలను, సమస్యలను శాసనసభ వేదికగా లేవనెత్తాలంటూ ప్రజలు, ఉద్యోగులు, యువకులు నిరంతరం ఫోన్లు చేస్తూ మెసేజ్‌లు పెడుతున్నారని తెలిపారు. ప్రజలు తమ గొంతును అసెంబ్లీలో వినిపించాలని ప్రాధేయపడుతుంటే, చర్చ జరగకుండా తమను బలవంతంగా బయటకు పంపించి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇకట్లకు గురవుతున్నారని ఆరోపించారు.రాజకీయ వార్తలు చదవండి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ఎప్పుడు పూర్తి చేస్తారని ఆర్టీసీ కార్మికులు, నిషేధిత జాబితా నుంచి తమ భూములను ఎప్పుడు తొలగిస్తారని రైతులు, జీవో 97ను ఎప్పుడు రద్దు చేస్తారని పాలిటెక్నిక్ విద్యార్థులు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. వీటితోపాటు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు, డీఏ, పీఆర్సీ కోసం ఉద్యోగులు, కారుణ్య నియామకాల కోసం సింగరేణి కార్మికులు, పెన్షన్ల పెంపు కోసం వృద్ధులు కండ్లల్లో ఒత్తులు వేసుకొని చూస్తున్నారని, ఈ అంశాలన్నీ సభలో ప్రస్తావనకు వస్తే జవాబు చెప్పలేమన్న భయంతోనే ప్రభుత్వం తమను సస్పెండ్ చేసి పారిపోయిందని దుయ్యబట్టారు.

మైకులు కట్ చేసినా.. ప్రజాక్షేత్రంలో గొంతును నొకలేరు

శాసనసభలో మైకులు కట్ చేసి, సభ్యులను సస్పెండ్ చేసి బలవంతంగా గొంతు నొకవచ్చేమో గానీ ప్రజాక్షేత్రంలో తమ గళాన్ని ఆపడం ఎవరి తరమూ కాదని హరీశ్‌రావు స్పష్టంచేశారు. ప్రభుత్వం ఎంతగా అణచివేయాలని చూస్తే, ప్రజాసమస్యలపై బీఆర్ఎస్ పార్టీ రెట్టింపు ఉత్సాహంతో పోరాడుతుందని తేల్చిచెప్పారు. అధికారం శాశ్వతం కాదని, నియంతృత్వ వైఖరితో ఎకువ కాలం ప్రజాస్వామ్యాన్ని బందీ చేయలేరని హెచ్చరించారు. గతంలో తనకు హిట్లర్ ఆదర్శమని స్వయంగా చెప్పుకున్న రేవంత్‌రెడ్డి, నేడు అదే తరహా నియంతృత్వ పోకడలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి నిరంకుశ పాలకులు చరిత్ర ఇచ్చే తీర్పు నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. తెలంగాణ సాధించిన కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతల వ్యక్తిగత దూషణలు, రాజకీయ కక్షసాధింపు చర్యలను రాష్ట్ర ప్రజలు అత్యంత నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు.

# నేడు భారత్, బంగ్లాదేశ్ సెమీస్



దుబాయ్ (యుఏఈ) :
అజేయ రికార్డుతో సెమీఫైనల్‌కు చేరుకున్న భారత మహిళల జట్టు.. నేడు ఫైనల్ బెర్త్‌పై కన్నేసి బరిలోకి దిగుతున్నారు. గ్రూప్ దశలో ఏకపక్ష విజయాలు నమోదు చేసిన హర్మన్‌ప్రీత్‌కౌర్ సేన నేడు కీలక సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. గత సీజన్‌లో బంగ్లాదేశ్ చేతిలో భంగపడిన టీమ్ ఇండియా.. నేడు ఆల్‌రౌండ్ షోతో ఫైనల్లో అడుగుపెట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంది. మహిళల ఆసియా కప్‌లో భారత్, బంగ్లాదేశ్ తొలి సెమీఫైనల్ పోరు నేడు.

జోరుమీదున్న భారత్

టైటిల్ ఫేవరేట్‌గా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన టీమ్ ఇండియా గ్రూప్ దశలో ఆ ట్యాగ్‌కు న్యాయం చేసింది. ఓపెనర్ స్మృతీ మంధాన పరుగుల వరద పారిస్తుండగా.. స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మలు మ్యాజిక్ చేస్తున్నారు. స్మృతీ మంధాన, షెఫాలీ వర్మ, ప్రతికా రావల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, భార్తి ఫుల్‌మాలీ తమదైన ఇన్నింగ్స్ బాకీ పడ్డారు. దీప్తి వర్మ, ప్రేమ రావత్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, నందని శర్మలు నిలకడగా రాణిస్తున్నారు. దీంతో భారత్ నేడు సెమీఫైనల్లో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది.

బౌలర్లపైనే భారం

గత ఆసియా కప్‌లో భారత్‌పై సంచలన విజయం సాధించిన బంగ్లాదేశ్ నేడు సెమీఫైనల్లోనూ అటువంటి ప్రదర్శన పునరావృతం చేయాలనే ఆలోచనతో కనిపిస్తోంది. స్వింగ్ బౌలర్ మారుఫా అక్తర్, ఫహిమా ఖాటున్, నహిదాలపై బంగ్లాదేశ్ ఎక్కువగా ఆశలు పెట్టుకుంది. భారత బ్యాటింగ్ లైనప్‌ను స్వల్ప స్కోరుకు పరిమితం చేయటమే బంగ్లాదేశ్ గేమ్ ప్లాన్‌గా కనిపిస్తోంది. దుబాయ్ పిచ్ పరిస్థితుల్లో ఎవరి బౌలింగ్ ప్రణాళికలు పట్టాలెక్కుతాయో చూడాలి.

# ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం...

-ఉత్తరాంధ్రలో మూడు రోజులు వర్షాలు
-ఉత్తరాంధ్రకు వర్ష సూచన..
-రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం
-పిడుగులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం
-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచన



**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఉత్తర బంగాళాఖాతంలో రేపు (గురువారం) అల్పపీడనం ఏర్పడనుందని, దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో, ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ మార్పులను గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.
ఈ అల్పపీడన ప్రభావంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు, కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్షం కురుస్తున్నప్పుడు, ముఖ్యంగా ఉరుములు, పిడుగులు పడే సమయంలో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని హెచ్చరించారు. చెట్ల కింద, భారీ హోర్డింగుల వద్ద, శిథిలమైన నిర్మాణాల దగ్గర నిలబడటం ప్రమాదకరమని స్పష్టం చేశారు.

వివిధ జిల్లాల్లో వర్ష సూచన వివరాలు

-గురువారం: శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.
-శుక్రవారం: ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయి. మిగిలిన జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి జల్లులు పడొచ్చని అంచనా వేస్తున్నారు.
-శనివారం: విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయని ఏపీ విపత్తుల శాఖ పేర్కొంది.

**అప్రమత్తంగా ఉండాలి**

ఈ అల్పపీడన కదలికలను, వాతావరణ మార్పులను అధికారులు నిశితంగా గమనిస్తున్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# తెలుగు రాష్ట్రాలకు రైల్వే లైన్లు

- రూ. 10,021 కోట్లతో భారీ మల్టీ-ట్రాకింగ్
- ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం!
- సికింద్రాబాద్ - కాజీపేట, అరక్కోణం - రేణిగుంట మార్గాలలో మల్టీట్రాకింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్
- దేశవ్యాప్తంగా 17 జిల్లాల్లో 540 కి.మీ మేర పెరగనున్న రైల్వే నెట్‌వర్క్
- 2029-30 నాటికి ప్రాజెక్టుల పూర్తికి లక్ష్యం



న్యూఢిల్లీ,
తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ పరిధిలో 17 జిల్లాల మీదుగా ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారమిక్కడ సమావేశమైన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ. 10,021 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 540 కి.మీ. మేర భారత రైల్వే పరిధిని పెంచే ఈ ప్రాజెక్టులను 2029-30 నాటికి పూర్తి చేసేలా ప్రణాళికల రూపకల్పన జరిగినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

ప్రాజెక్టుల వివరాలు

-అరక్కోణం - రేణిగుంట 3, 4వ లైన్ - 77 కిలోమీటర్లు
- వైట్ ఫీల్డ్ - బంగారుపేట 3, 4వ లైన్ - 47 కిలోమీటర్లు
- హోసూర్ - ఒమలూర్ డబ్లింగ్ (రెండు లైన్ల నిర్మాణం) - 147 కిలోమీటర్లు
- సేలం - కరూర్ - దిండిగల్ డబ్లింగ్ - 159 కిలోమీటర్లు
- సికింద్రాబాద్ మల్టీ ట్రాకింగ్ (ఘటకేసర్) - కాజీపేట్ - 110 కిలోమీటర్లు

ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు అనుసంధానం

పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ఆధారంగా ఈ ప్రాజెక్టులను రూపొందించారు. సమగ్ర ప్రణాళిక, భాగస్వాముల సంప్రదింపుల ద్వారా మల్టీ మోడల్ అనుసంధానతను, రవాణా సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ ప్రాజెక్టుల ఉద్దేశం. ప్రజలు, సరుకులు, సేవల రవాణాకు అంతరాయం లేని అనుసంధానతను ఇవి అందిస్తాయి. ఈ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 52 లక్షల జనాభా గల దాదాపు 2,121 గ్రామాలకు అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయి.
ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టుల ద్వారా తిరుపతి, సుబ్రహ్మణ్యస్వామి ఆలయం (తిరుత్తణి), శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం (తిరుచానూరు), కోటిలింగేశ్వర దేవాలయం, శ్రీ నీల భైరవేశ్వర స్వామి ఆలయం, బంగారు తిరుపతి, కోలార్ బంగారు గనులు, హోగెనక్కల్ జలపాతం, హోసూర్ కోట, మెట్టూర్ డ్యామ్, కొడైకెనాల్ కొండలు, సత్యమంగళం వన్యప్రాణుల అభయారణ్యం, నమక్కల్ ఆంజనేయర్ ఆలయం, నమక్కల్ కోట, కళ్యాణ పశుపతేశ్వర ఆలయం, యాదగిరిగుట్ట ఆలయం, భువనగిరి కోట, సురేంద్రపురి, స్వర్ణగిరి ఆలయం వంటి దేశవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు రైలు అనుసంధానం మెరుగవుతుంది. బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహారధాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువులు వంటి వస్తువుల రవాణాకు ఈ ప్రాజెక్టులు కీలక మార్గాలు. ఈ పెంపుదల ద్వారా ఏటా అదనంగా 47 ఎంటీపీఏ (ఏడాదికి మిలియన్ టన్నుల) సరుకు రవాణా సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు.

# తెలంగాణలో కర్ణాటక రూల్స్!

(మొదటి తరువాయి)

వార్తలు ప్రచారం చేసే వారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.5 లక్షల నుంచి 10 లక్షల జరిమానా విధించే విధంగా కఠిన చట్టాలను అమలు చేయనున్నారు. అదేవిధంగా తప్పుడు వార్తలకు సంబంధించిన కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి కోర్టుకు ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించనున్నారు. ఈ చర్యలు తప్పుడు సమాచారం వల్ల జరిగే నష్టాన్ని తగ్గించి, బాధితులను త్వరగా శిక్షించడానికి దోహద పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ జీవోలను కూడా మార్ఫింగ్ చేయడంపై సర్కారు సీరియస్‌గా పరిగణిస్తోంది.

కొత్త చట్టాలకు శ్రీకారం

సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫోటోలు, బాడీ షేమింగ్‌లు, తప్పుడు కథనాల కట్టడికి కొత్త చట్టాలకు శ్రీకారం చుడుతోంది. ఇకపై వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టా, యూట్యూబ్‌లో రాజకీయ నేతలపై అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకర, అవమానకర రీతిలో సందేశాలు, ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా అనుచిత పోస్టులపై ఫేక్‌న్యూస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయనున్నారు. వెరసి రాష్ట్రంలో సోషల్‌మీడియాలో గీత దాటితే కేసులు నమోదు కటకటాల పాలు చేసేందుకు ప్రభుత్వం కొత్త చట్టాల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.


**ప్రత్యేక సెల్**

రాష్ట్ర పోలీసు శాఖలో సోషల్ మీడియాకు మూకు తాడు వేసేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. అటు రాజకీయ, ఇటు పోలీస్ శాఖలపై వ్యక్తిగత దూషణలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకునేందుకు స్పెషల్ టీంలను రంగంలోకి దించనున్నారు. సామాజిక మాధ్యమాలలో ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వీరిపై ఇప్పటి వరకు ఐటీ చట్టం కింద కేసులు, రౌడీషీట్లు తెరవడంతో పాటు వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేసేందుకు సర్కారు సమాయత్త మౌతోంది. రెచ్చగొట్టే పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం, షేర్ చేయడం కూడా నేరంగా పరిగణించనున్నారు.

**ఊరు.. పేరు లేని పీడీఎఫ్ పత్రికలపై**

ఆర్ఎన్ఐ, ఊరుపేరు మార్కెట్లో దర్శనమిస్తున్న పీడీఎఫ్ పత్రికలపై పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారు. టీఎల్ నంబరు లేకుండా పత్రికలలో ఊహాజనిత వార్తలు ప్రచురించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఈ తరహా పీడీఎఫ్ పత్రికలను గుర్తించాలని పీఆర్‌ఓఐఐ రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖకు ఆదేశాలిచ్చింది. ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా మేరకు పోలీసులు సైతం జిల్లాలలోని పీడీఎఫ్ పత్రికల సమాచారాన్ని సేకరించి స్థానిక పోలీసు లకు నివేదిక ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇక పోలీసు యంత్రాంగం ఊరు, పేరు లేని పత్రికలను నిర్వహిస్తున్న వారిపై తగినచర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది.

# తీవ్రమైన ‘జల’ యుద్ధం



జనరల్ డెస్క్)
మధ్యప్రాచ్యంలో ‘జల’ యుద్ధం తీవ్ర మైంది. అమెరికా సైనిక దళాలు మంగళవారం ఐదు ఇరాన్ చమురు ట్యాంకర్లపై దాడి చేశాయి. వీటిలో ఒక దానిని నీటిలో ముంచేశాయి. దీనికి ప్రతీకారంగా అమెరికా నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అంతేకాక జోర్డాన్‌లోని అమెరికా సైనిక ఆస్తులను లక్ష్యంగా చేసుకొని వరుసగా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. ఇదిలావుండగా అమెరికా-ఇరాన్ ఘర్షణలు, సౌదీ అరేబియాలో హౌతీల దాడుల నేపథ్యంలో చమురు ధర బుధవారం బ్యారల్‌కు వంద డాలర్లు దాటింది. జూలై తర్వాత చమురు ధర ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో నాలుగు ముడి చమురు రవాణా నౌకలపై, పర్షియన్ గల్ఫ్‌లో ఇరాన్ చమురు ఎగుమతులకు కేంద్రంగా ఉన్న ఖర్గ్ దీవి సమీపంలో ఓ నౌకపై దాడి చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తెలిపింది. వీటిలో ఎం/టీ రెస్కో అనే నౌక మంటల్లో చిక్కుకొని గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మునిగిపోయింది. తాను లక్ష్యంగా చేసుకున్న నౌకలపై దాడి చేయడానికి ముందు వాటిని వదిలేసి వెళ్లిపోవాలని సిబ్బందిని అమెరికా దళాలు ఆదేశించాయి. రెండు నౌకలలోని సిబ్బందిని లైఫ్‌బోట్లలో ఒడ్డుకు చేర్చారు. గత రెండు రోజులుగా తన నౌకలపై ఇరాన్ రెండుసార్లు దాడులకు ప్రయత్నించడంతో అమెరికా ప్రతిదాడులకు దిగింది. అమెరికా నౌక ఇరాన్ క్షిపణులను తప్పించుకొని ప్రాంతీయ జలాలలో గస్తీని కొనసాగిస్తోందని సెంట్‌కామ్ తెలియజేసింది. అమెరికా దాడులపై మండిపడిన ఇరాన్ సేనలు జోర్డాన్‌పై పెద్ద ఎత్తున క్షిపణు లను ప్రయోగించాయి. అమెరికా దళాలు ఉపయోగిస్తున్న మువఫ్ఫాక్ సాల్టీ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు జరిపాయి. ఇరాన్ వైపు నుంచి 20 బాలిస్టిక్ క్షిపణులు దూసుకొచ్చాయని, వాటిలో 18 క్షిపణులను తమ గగనతల రక్షణ వ్యవస్థలు విజయ వంతంగా ధ్వంసం చేశాయని, రెండు క్షిపణులు నిర్జన ప్రాంతాలలో పడ్డాయని జోర్డాన్ చెప్పింది. కాగా బహెరెన్, కువైట్ ఓడరేవుల సమీపంలో ఉన్న చమురు ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. నౌకలు లంగరు వేసి ఉన్నా లేదా ఓడరేవులలో నిలిచి ఉన్నా వెంటనే వదిలేయాలని ఐఆర్‌జీసీ సూచించింది. అయితే ఇరాన్ తమ నౌకలపై దాడి చేసిన ప్రతిసారీ తాము ప్రతీకార దాడులు జరుపుతామని కొలంబియా పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో హెచ్చరించారు.

# డిఫెన్స్‌పై భారత్ ఫోకస్!



నేషనల్ బ్యూరో:
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రేపు (శుక్రవారం) భారత్‌కు రానున్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం కోసం ఆయన వస్తున్నారు. సెప్టెంబరు 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత మంటపంలో ఈ సదస్సు జరుగుతుంది. అంతకుముందే మోడీతో పుతిన్ కీలక భేటీలో పాల్గొంటారని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ఈ సమావేశంలో డిఫెన్స్ సహకారం పైనే ఇరుదేశాధినేతలు ప్రధానంగా చర్చిస్తారని తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు, రష్యా తయారు చేసిన ఐదో తరం సు-57 ఫైటర్ జెట్, బ్రహ్మోస్ మిస్సైల్స్ అప్‌గ్రేడ్ చేయడంపై మోడీ, పుతిన్ చర్చించనున్నట్లు సమాచారం. మిలిటరీ, టెక్నికల్ సహకారంపై ఈ భేటీలో ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్లు రష్యా అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలియజేశారు. కొంతకాలంగా తమ ఐదో తరం సు-57 ఫైటర్ జెట్‌లను భారత్‌కు అమ్మడంతోపాటు, వాటి టెక్నాలజీని కూడా పూర్తిగా భారత్‌కు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు రష్యా పలుమార్లు చెప్పిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం భారత్ కూడా ఐదో తరం ఫైటర్ జెట్స్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. అలాగే ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత రక్షణలో కీలక పాత్ర పోషించిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను కూడా అదనంగా కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. స్వయంగా పుతిన్ వచ్చి రక్షణ చర్చలు జరపనున్న నేపథ్యంలో.. బ్రిక్స్ సమావేశం కన్నా ఈ భేటీపై అంతర్జాతీయంగా ఫోకస్ పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఎస్-400 డెలివరీలపై చర్చ

రష్యాతో ఐదు ఎస్-400 ట్రయంఫ్ సిస్టంల కోసం 2018లోనే 5.43 బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని భారత్ చేసుకుంది. వీటిలో మూడింటిని రష్యా ఇప్పటికే డెలివరీ చేయగా.. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా మిగతా రెండింటి డెలివరీ ఆలస్యమైంది. వీటిని ఈ ఏడాదిలోనే అందిస్తామని రష్యాస్తోంది. ఇక వ్యూహాత్మకంగా మరింత కీలకమైన అంశం సు-57 ఫైటర్ జెట్స్ అని చెప్పొచ్చు. ఈ జెట్స్‌ను భారత్‌కు అమ్మే అంశం పుతిన్ ఎజెండాలో ప్రధానంగా ఉందని పెస్కోవ్ తెలిపారు. భారత వాయుసేన తమ కాంబ్యాట్ ఎయిర్‌క్రాఫ్ట్ సంఖ్యను బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న వేళ.. ఈ ఐదో తరం ఫైటర్ జెట్ ఎయిర్‌ఫోర్స్‌కు అందితే ఐఏఎఫ్‌కు అనూహ్య బలం చేకూరనుంది. భారత్ మాత్రం కేవలం జెట్స్ కొనడం కంటే వాటి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేసుకొని, స్థానికంగానే సు-57 జెట్స్‌ను తయారు చేయాలని ఆలోచిస్తోంది. భారత సైంటిస్టులు ఈ విచారాలు అడుగుతున్నట్లు పెస్కోవ్ కూడా ధ్రువీకరించారు. వీటితోపాటు భారత సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ ‘బ్రహ్మోస్’ను అప్‌గ్రేడ్ చేసే అంశంపై కూడా పుతిన్, మోడీ భేటీలో చర్చ జరగనున్నట్లు పెస్కోవ్ వెల్లడించారు.

## కాళోజీ జయంతి ఉమ్మడి పాలమూరు జల సాధన దీక్షా

# దినంగా పాటించిన జల సాధన కమిటీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ డైరీ) :**
ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ తరపున ఈరోజు షాద్ నగర్ బ్లాక్ ఆఫీస్ లో కమిటీ తరపున కరపత్రాల పంపిణీ జరిగింది ఈ సందర్భంగా పాల్గొన్న వాళ్లు జిల్లాకు చాలా అన్యాయం జరిగిందని ఈ జిల్లా గుండా 3 00 కిలోమీటర్లు కృష్ణానది ప్రవహిస్తున్న జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టకపోవడం చాలా శోచనీయం అని ఎన్ని పార్టీలు ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని అన్ని పార్టీలను దయ్యబట్టారు ప్రస్తుతం ఈ జిల్లా కు సంబంధించిన రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినా ఈ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి బడ్జెట్ కేటాయింపులు చేయకుండా నల్లగొండ జిల్లా ప్రాజెక్టులకు అనుమతి లిస్టు బడ్జెట్లు కేటాయిస్తున్నారని , నల్గొండ జిల్లాకు నీటిపారుదల సౌకర్యం ఎంతో ఉన్న తిరిగి అదే జిల్లాకు లాభం చేయడం జరుగుతుందని దీనికి ఇప్పుడు ఉన్నటువంటి నీటిపారుదల శాఖ మాత్యుల హస్తమునదని నీటిపారుదల శాఖ మంత్రి (ఉత్తంకుమార్ రెడ్డి) అంటే ఒక జిల్లా మంత్రి కాదని మొత్తం రాష్ట్రానికి అని మొత్తం రాష్ట్రాన్ని ఆయన చూడాల్సిన అవసరం ఉంది కానీ అవి ఏవి చూడకుండా రాజకీయ డామినేషన్ తో వాళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకుంటూ ఇతర జిల్లాలకు న్యాయం చేయకుండా పదవిలో ఉండటం చాలా శోచనీయమని పాల్గొన్న వాళ్లు ఖండించారు ముఖ్యమంత్రి చొరవ తీసుకొని తాను పుట్టిన జిల్లాకు





ఈ ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉన్నదని తాను తిరిగిన ప్రాంతాలు ఎర్రవల్లి, ఎర్రవల్లి తాండా , ఉల్పర, ఇర్విన్, హజలాపూర్ గ్రామాల పొలాలన్నీ పోయి అక్కడి ప్రజలు నిర్వాసితులు అవుతున్నారని వారు దాదాపు 300 రోజులు నుండి నిరాహార దీక్షలు చేపడుతున్న ఆ ప్రాంత ప్రస్తుత ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా ఆ ధర్నా శిబిరానికి సందర్శించిన పాపాన పోలేదు ఆ ప్రజలు తమ జీవితాలు నాశనమవుతాయని మాకు ఈ ప్రాజెక్టులు వద్దని పలు సందర్భాల్లో ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ వారి ప్రాతినిధ్యాలు ఏ మాత్రం పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేమా ఇది ఒక నియంతల పాలనా అని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలో ఉన్నారు వీరందరూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ జిల్లాకు ప్రాజెక్టులు వచ్చేటట్లు లేదా ఈ జిల్లాకు రావలసిన నీటి పంపకం సక్రమంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి వీలైతే వీరంతా మూకుమ్మడి రాజనామాలు చేస్తే ఏ ప్రభుత్వమైనా దిగి వస్తుంది మన జిల్లా ఎమ్మెల్యేల బలంతోనే ఈ ప్రభుత్వం మనుగడలో ఉన్నది 12 మంది రాజీనామా చేస్తే ప్రభుత్వమే నిలబడదు ఆ వైపున స్థానిక ఎమ్మెల్యేలు ఆలోచించాలని మీ పదవీకాలంలో జిల్లాకు న్యాయం జరిగితే అది కొన్ని తరాల వరకు చిరస్థాయిగా మీ పేరు ఉంటుంది అని పలువురు మాట్లాడినారు

చివరగా దిండి లిఫ్ట్ రద్దు చేసి నల్గొండకు పోయే నీటిని ఆపుదలు చేయాలని నల్గొండకు ఇప్పటికే పలు దశల నీరు అందుతుందని అవసరం అయితే గోదావరి నీళ్లు కూడా వాళ్లకు మళ్ళించవచ్చని ఆ దశగా నీటిపారుదల శాఖ మంత్రి ఆలోచించాలని పలువురు కోరుతున్నారు. డిండి లిఫ్ట్ ద్వారా నీటిని నల్లగొండకు తరలించిపోయినట్లయితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో చివరిదైనటువంటి లక్ష్మిదేవపల్లి రిజర్వాయర్కు చుక్క నీరు వచ్చే అవకాశం కూడా లేదు కాబట్టి ఈ ప్రాంతానికి చెందినటువంటి షాద్నగర్ ఎమ్మెల్యే డిండిల్ లిఫ్ట రద్దు కొరకు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని అట్లనే ఉమ్మడి మహబూబ్నగర్ ప్రజా ప్రతినిధి అందరు కూడా డిండి లిఫ్ట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తుందిఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ షాద్నగర్ కన్వీనర్ టి జి శ్రీనివాస్, రామారావు,రవీంద్రనాథ్ తిరుమలయ్య , వెంకటయ్య, సత్యం , రామ్, పద్మారావు ప్రశాంత్, ఆకాష్ మొదలగువారు పాల్గొని కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది.

## నేటి 'చలో హైదరాబాద్' మహాధర్నాకు రెవెన్యూ ఉద్యోగులు తరలిరావాలి: ట్రెసా పిలుపు



**జర్నలిస్ట్ డైరీ వికారాబాద్ సెప్టెంబర్ 09:-**
తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ (TGE-JAC) పిలుపు మేరకు నేడు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న "చలో హైదరాబాద్" మహాధర్నాలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా క్యాజువల్ లీవ్ (జూ) మంజూరు చేయాలని కోరుతూ 'ట్రెసా' జిల్లా శాఖ బుధవారం వికారాబాద్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ట్రెసా జిల్లా అధ్యక్షుడు జి. విజయేందర్ మాట్లాడుతూ.. కలెక్టర్, అదనపు కలెక్టర్ తమ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. జిల్లాలోని మండల, డివిజన్ స్థాయి రెవెన్యూ ఉద్యోగులందరూ (ఆఫీస్ సబార్డినేట్ల నుంచి తహసీల్దార్ల వరకు) సంబంధిత తహసీల్దార్ల నుంచి అనుమతి పొంది, నేడు జరిగే మహాధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటూనే, ఉద్యోగులంతా హాజరై ఐక్యతను చాటాలని, సిబ్బంది పాల్గొనేలా తహసీల్దార్లు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ట్రెసా జిల్లా ఉపాధ్యక్షులు దీపక్, నైమత్ అలీ, యూనుస్, కార్యవర్గ సభ్యులు సురేష్, శ్రీవాణి, ప్రవీణ్, రమేష్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


TELANGANA REVENUE EMPLOYEESSERVICES ASSOCIATION (TRESA)
VIKARABAD DISTRICT
Reg. No.750/2010, Dt 10.09.2010

G.Vijayender, President 995907185 — Muniruddin, GeneralSecretary 7995061175

To
The District Collector,
Vikarabad District.

Date:08.09.2026

Respected Sir,

Sub: TRESA, Vikarabad District – Request for permission to avail One Day Casual Leave on 10-09-2026 by Revenue Employees (O.S. to Tahsildars) to participate in TGEJAC "Chalo Hyderabad" programme at LB Stadium, Hyderabad – Reg

<< <> >>

We respectfully submit that the Telangana Employee JAC (TGEJAC) has called for "Chalo Hyderabad" programme on 10-09-2026 at LB Stadium, Basheerbagh, Hyderabad, in support of various legitimate demands of the employees.

All the Revenue Employees in Vikarabad District i.e., from Office Subordinate to Tahsildars, who are members of TRESA, desire to participate in the said programme in a peaceful and democratic manner.

In this regard, on behalf of TRESA, Vikarabad District Unit, we request the good office to kindly accord permission to all Revenue Employees (O.S. to Tahsildars) working in Vikarabad District to avail One Day Casual Leave on 10-09-2026 and permit them to participate in the TGEJAC programme.

We assure that skeleton staff will be maintained for any urgent / emergency duties and the employees shall resume duties on the next working day without fail.

Hence, we requesting the kind office to consider our request sympathetically and issue necessary instructions to all Tahsildars / Controlling Officers in this regard.

Thanking you,

Yours faithfully,

General Secretary TRESA, VKB — President TRESA, VKB

OTHERS OFFICE BEARER

# సర్పంచుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**-సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్ శివ శంకర్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ డైరీ) :**
రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల్లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ - రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎల్. శివశంకర్ రెడ్డి నాయకత్వంలో 17 మండలాలకు సంబంధించిన సర్పంచులు అందరూ కలిసి ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్, రవీందర్ రెడ్డిలతో పాటు అనేక గ్రామాల సర్పంచులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎల్. శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల స్వయం ప్రతిపత్తిని కాపాడేందుకు మరియు స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన డిమాండ్లు**

-పంచాయతీ రాజ్ చట్టం 2018 సవరణ: ఉమ్మడి రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం 2004కు విరుద్ధంగా, పంచాయతీరాజ్ సంస్థల మనుగడను ప్రశ్నార్థకం



చేస్తూ అధికారుల పెత్తనానికి ప్రాధాన్యతనిస్తున్న "తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం - 2018" ను రద్దు చేయాలి లేదా సవరించాలి.

-73వ రాజ్యాంగ సవరణ అమలు: 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని 243 ం 11వ షెడ్యూల్‌లో ఉన్న 29 అధికారములు, విధులు, నిధులను యథాతథంగా పంచాయతీలకు కేటాయించాలి.

-ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు: గ్రామాలు, రాజకీయ వివాదాలతో అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నందున ఉప సర్పంచుల చెక్ పవర్‌ను రద్దు చేయాలి.

-విద్యుత్ బిల్లుల చెల్లింపు: ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన విధంగానే పంచాయతీ విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే నేరుగా చెల్లించాలి.

-స్థానిక పన్నుల జమ: గ్రామ పంచాయతీ స్థానిక పన్నులను, స్టాంప్ డ్యూటీలను, సీనరేజ్, మైనింగ్ మరియు పన్నులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయాలి.

-రెవెన్యూ సరిహద్దుల నిర్ణయం: నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీల పరిధిని రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా నిర్ణయించాలి.

-తండా పంచాయతీలకు భవనాలు: తండా గ్రామ పంచాయతీలకు GP భవనములు మరియు రోడ్లను మంజూరు చేయాలి.

-ముఖ్యమంత్రి హామీ నిధుల విడుదల: గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన విధంగా మైనర్ గ్రామ పంచాయతీలకు ?5 లక్షలు, మేజర్ గ్రామ పంచాయతీలకు ?10 లక్షలు వెంటనే విడుదల చేయాలి.

-జనరల్ ఫండ్ బకాయిలు: గత 2 సంవత్సరాల నుండి నిలిచిపోయిన జనరల్ ఫండ్ బకాయిలు దాదాపు ?500 కోట్లను వెంటనే విడుదల చేయాలి.

-15వ ఆర్థిక సంఘం నిధులు: 15వ ఆర్థిక సంఘం కింద కేంద్రం నుండి తెలంగాణకు రావలసిన ?1090 కోట్ల బకాయిలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలి.

-మ్యాచింగ్ గ్రాంట్లు: తెలంగాణ ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్లు ?2,979 కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి.

- MLC ఎన్నికల్లో ఓటు హక్కు: మీూజ ఎన్నికలలో సర్పంచులకు ఓటు హక్కు కల్పించాలి.

-గౌరవ వేతనం పెంపు: SC/ST/BC/మైనార్టీ సర్పంచుల కోసం సర్పంచుల గౌరవ వేతనాన్ని ?6,500/- ల నుండి ?25,000/- లకు పెంచాలి.

-ఇందిరమ్మ కమిటీల జీవో రద్దు: "ఇందిరమ్మ కమిటీల" పేరుతో గ్రామ సభ మరియు సర్పంచుల అధికారాలను నీరుగారుస్తున్న జీవోను వెంటనే రద్దు చేయాలి.

MGNREGS నిధులు: ఉపాధి హామీ (MGN-REGS) కింద కేంద్ర ప్రభుత్వం కేటాయించే బడ్జెట్‌ను నేరుగా గ్రామ పంచాయతీ అకౌంట్‌లో జమచేయాలి.

## తన మేనల్లుడు చిన్న శ్రీను టీడీపీలో చేరడంపై స్పందించిన వైసీపీ మాజీ మంత్రి బొత్స

**-చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన చిన్న శ్రీను**

**-రాజకీయాల్లో మనిషి అనేవాడికి స్వార్థం ఉంటుందన్న బొత్స**

**-రాజకీయాల్లో పార్టీలు మాత్రమే శాశ్వతమని వ్యాఖ్య**

**విశాఖపట్నం, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ**
వైసీపీ కీలక నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) వైసీపీకి రాజీనామా చేసి... ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన సంగతి



తెలిసిందే. ఈ నేపథ్యంలో బొత్స సత్యనారాయణ స్పందించారు.

**విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ...**
"రాజకీయాల్లో మనిషి అనేవాడికి స్వార్థం ఉంటుంది. మనుషులు వస్తుంటారు, పోతుంటారు. కానీ రాజకీయ పార్టీలు మాత్రమే శాశ్వతం. వైసీపీకి ఇది కొత్తేమీ కాదు. పార్టీ తన పని తాను చేసుకుంటూ ముందుకు పోతుంది" అని అన్నారు. కుటుంబ సభ్యుల నిర్ణయాలకు, తమ రాజకీయ ప్రయాణానికి ఎలాంటి సంబంధం లేదని బొత్స స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ముఖ్య నేతగా, జెడ్పీ ఛైర్మన్‌గా ఉన్న చిన్న శ్రీను రాజీనామాతో విజయనగరం, విశాఖ జిల్లాల వైసీపీలో ఒక్కసారిగా రాజకీయ అలజడి రేగింది

## అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**మంచాల (సెప్టెంబర్ 9) జర్నలిస్ట్ డైరీ.**
బోడకొండ గ్రామంలోని శ్రీ జగదాంబ దేవాలయంలో కస్నా నాయక్ కుటుంబ సభ్యులు బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదాంబ అమ్మవారికి అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అమ్మవారి సన్నిధిలో సాయి చరణ్య--సాయి వెంకట్ దంపతుల కుమార్తెకు వేదోక్తంగా నామకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారి అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.
అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, నామకరణ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని కస్నా నాయక్ కుటుంబ సభ్యులు తెలిపారు. జగదాంబ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసన్న, విజయ్ కుమార్, జెకే నాయక్, సంతోష్, మౌనిక, శ్యామ్, దీక్షితతో పాటు కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన ఎక్సైజ్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్

**వికారాబాద్ జిల్లా:**
వికారాబాద్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోకి నూతనంగా బదిలీపై వచ్చిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ (CI) జి. శారద, సబ్ ఇన్స్పెక్టర్ (SI) ఇబ్రహీం రజాక్‌లను వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం మల్లికార్జున్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు; ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ ప్రాంతంలో అక్రమ మద్యం, గుడుంబా నిర్మూలనతో పాటు శాఖాపరమైన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.



# షాద్‌నగర్ లో ఉద్యోగ సంఘాల మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ డైరీ) :** ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సరిత, ఏఓ జ్యోతి, డీటీలు బాలవర్ధన్, మధు, సీనియర్ అసిస్టెంట్లు చంద్ర మోహన్, స్వర్ణకుమారి, ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు ప్రవలిక, శోభతో పాటు ఉపాధ్యాయులు తిరుమలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రధాన డిమాండ్లలో 2వ పీఆర్సీని వెంటనే అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయడం, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించడం, ఓపీఎస్‌ను పునరుద్ధరించడం, ఉద్యోగులు, పెన్షనర్లకు క్యాష్‌లెస్ ఈహెచ్ఎస్‌ను అమలు చేయడం, జీవో 317 ద్వారా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం ఉన్నాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 10న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న మహా ధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ చెక్కుల పంపిణీ


**- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సియంఆర్ఎఫ్ చెక్కులు**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ డైరీ) :** నందిగామ మండలం మొదల్లగూడ గ్రామపంచాయతీలోని పరకల ఇందిరమ్మకు, పెద్దకుర్వ అమృతమ్మ, పయ్యావుల నవీన్ లకు మరియు శ్రీనివాసులగూడ లత తదితరులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదల్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు, శ్రీనివాసులగూడ సర్పంచ్ కుమ్మరి పద్మమ్మ క్రిష్ణయ్య, మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి, మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్, శ్రీనివాసులగూడ మాజీ సర్పంచ్ చంద్ర రెడ్డి, ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, మొదల్లగూడ ఉపసర్పంచ్ విక్రం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మొయినోదిన్, రామచంద్రయ్య, కోరె రాజు, షఫీ రమేష్ గౌడ్, జంగయ్య, నర్సిములు, ఆంజనేయులు గౌడ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, మురళి, శ్రీధర్ గౌడ్, దయాకర్ రెడ్డి, చింటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

**– తెలంగాణ భాషా యాసకు ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు కాళోజి**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ డైరీ) :** తెలంగాణ ప్రముఖ కవి, ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్‌లోని తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ,, తెలంగాణ భాష, యాస, సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని తన రచనలు, కవితల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి కాళోజి నారాయణరావు అని కొనియాడారు. తెలంగాణ మాండలికానికి, ప్రజల భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. కాళోజి నారాయణరావు కర్ణాటకలో జన్మించినప్పటికీ తెలంగాణపై అపారమైన మక్కువతో ఈ ప్రాంత ప్రజల సమస్యలపై స్పందిస్తూ, తెలంగాణ కోసం జరిగిన ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషించారని తెలిపారు. ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. అనంతరం పంది వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ,, కాళోజి నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ కవి జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాళోజి కవితలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ఉద్యమానికి ఆయన సాహిత్యం ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, మేకల వెంకటేష్, రవి గౌడ్, సునీల్ రెడ్డి, సిందం విటలయ్య, అద్దెట్ల రాజు, అల్లాడ శేఖర్, కుడుముల మల్లేష్, పినపాక ప్రబాకర్, సునీల్ రెడ్డి, సుదాకర్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి గుడ్‌బై చెప్పిన యువ నేత పసుపుల ప్రశాంత్
## బీజేపీ సిద్ధాంతాలకు.. నేను పనిచేసిన సిద్ధాంతాలకు పొంతన లేదు

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ డైరీ) :** బీజేపీలో చేరడం తన రాజకీయ జీవితంలో తాను చేసిన చారిత్రాత్మక తప్పిదమని, ఇకపై బీజేపీ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని పసుపుల ప్రశాంత్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను వాస్తవానికి ఏ సిద్ధాంతాలను నమ్మి, వాటి కోసం పనిచేశానో, ఆ సిద్ధాంతాలకు బీజేపీ సిద్ధాంతాలకు పొంతన లేదని అన్నారు. రాజకీయ పరిస్థితుల కారణంగా తాను ఒక సమయంలో ఒంటరిగా మిగిలిపోయానని, అదే సమయంలో అందే బాబన్న తనను బీజేపీలోకి తీసుకురావడంతో, ఆ సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో అర్థం కాక బీజేపీలో చేరానని తెలిపారు. "నేను తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పుడు నేను సమర్థించుకోలేకపోతున్నాను. పార్టీలో చేరిన తర్వాత అక్కడి రాజకీయ వాతావరణంలో నేను ఇమడలేకపోయాను. నన్ను నమ్మి నాతో కలిసి నడిచిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా క్షమాపణ కోరుతున్నాను" అని పసుపుల ప్రశాంత్ అన్నారు.
అయితే అందే బాబన్నపై తాను ఎలాంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని, ఆయనంటే తనకు వ్యక్తిగతంగా ఎంతో గౌరవం ఉందని స్పష్టం చేశారు.



"బాబన్నా.. నన్ను పార్టీలోకి తీసుకొచ్చినందుకు థాంక్ యూ. మీపై నాకు వ్యక్తిగతంగా ఎలాంటి వ్యతిరేకత లేదు. మీంటే నాకు గౌరవం ఉంది. కానీ రాజకీయంగా బీజేపీలో కొనసాగడం మాత్రం నా వల్ల కావడం లేదు" అని పేర్కొన్నారు. తనను పార్టీలోకి తీసుకొచ్చి నమ్మించి మోసం చేశారనే భావన తనలో ఉందని, ఈ అనుభవం తనను తీవ్రంగా బాధించిందని తెలిపారు. అయితే ఈ విషయాన్ని వ్యక్తిగత వివాదంగా మార్చడం తనకు ఇష్టం లేదన్నారు. రాజకీయాల్లో కొన్ని నిర్ణయాలు మనం తీసుకుంటాం.. కొన్ని నిర్ణయాలు మన జీవితానికి పాఠాలుగా మారతాయి. బీజేపీలో చేరడం కూడా నాకు అలాంటి ఒక పాఠమే. తప్పు జరిగిందని అంగీకరించడానికి నేను వెనుకాడను. నా నిర్ణయం వల్ల ఎవరైనా బాధపడి ఉంటే నన్ను క్షమించాలి" అని పసుపుల ప్రశాంత్ అన్నారు. ఈ రోజు నుంచే బీజేపీకి దూరం"ఈ రోజు నుండి నాకు బీజేపీ పార్టీతో ఎలాంటి సంబంధం లేదు. ఇకపై నా రాజకీయ ప్రయాణం ఏ దిశగా సాగాలనే నిర్ణయాన్ని ఆలోచించి తీసుకుంటాను. నన్ను నమ్మిన ప్రజలు, నా వెంట నిలిచిన మిత్రులు, కార్యకర్తలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని పసుపుల ప్రశాంత్ స్పష్టం చేశారు. చివరగా.. గతంలో తనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ, తనను అభిమానించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, తన వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగితే తనను మనస్ఫూర్తిగా క్షమించాలని పసుపుల ప్రశాంత్ కోరారు.

# 'వెలిగొండ' ఫీడర్ కెనాల్‌లో 'గల్లంతైన' వ్యక్తి కోసం ముమ్మరంగా 'గాలింపు' చర్యలు





**-ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టిన మార్కాపురం పోలీసులు**

**మార్కాపురం, జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఈ నెల 5వ తేదీన వెలిగొండ ఫీడర్ కెనాల్ వద్ద నీటిని చూసేందుకు వెళ్లిన దోర్నాల మండలం కటకానిపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రాజ్‌కుమార్ (23), పుప్పాల వినయ్‌కుమార్ (23) ప్రమాదవశాత్తు కాలువలోకి జారిపడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, గాలింపు చర్యలు చేపట్టారు.

**ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు..**

మార్కాపురం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరంగా చేస్తున్నారు. ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన గజ ఈతగాళ్లు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను తో పాటు మనుషులు వెళ్లి గాలించడానికి వీలులేని ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు

**లభ్యమైన పుప్పాల వినయ్‌కుమార్ మృతదేహం**



ఈ నెల 6వ తేదీ ఉదయం నుంచి వెలిగొండ ఫీడర్ కెనాల్‌తో పాటు నల్లమల్ల సాగర్‌లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, 7వ తేదీ సాయంత్రం పుప్పాల వినయ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

**మరో వ్యక్తి పుప్పాల రాజ్‌కుమార్ ఆచూకీ కోసంముమ్మరంగా గాలింపు చర్యలు**

మరో వ్యక్తి పుప్పాల రాజ్‌కుమార్ ఆచూకీ కోసం ప్రస్తుతం 15 మంది ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, నాలుగు డ్రోన్ల సహాయంతో నల్లమల్లసాగర్ పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. అదనంగా, మరో 15 మంది సభ్యులతో కూడిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందం ఈరోజు అక్కడికి చేరుకుని గాలింపు, సహాయక చర్యల్లో పాల్గొననుంది.
నల్లమల్లసాగర్‌లోకి ఇటీవల కొత్తగా నీరు చేరడంతో, గతంలో చెట్లు, ముళ్లకంచెలు, దట్టమైన ముళ్ల పొదలు ఉన్న ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో గాలింపు చర్యలు క్లిష్టంగా మారినప్పటికీ, ఎస్‌డీఆర్ఎఫ్ మరియు పోలీసు సిబ్బంది అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రాజ్‌కుమార్ ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలను నిరంతరాయంగా కొనసాగిస్తూ, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

**పిల్లలు, యువత నీటి ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్త వహించాలి**

ప్రజలు కాలువ, సాగర్ పరిసర ప్రాంతాలకు అనవసరంగా వెళ్లవద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నీటిలోకి దిగడం లేదా సెల్ఫీలు తీసుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని పోలీసులు సూచించారు. పిల్లలు, యువత నీటి ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, పోలీసుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

# షాద్‌నగర్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్

**పెండింగ్ దర్యాప్తులు, కీలక కేసులపై సమీక్ష..
సకాలంలో దర్యాప్తులు పూర్తి చేయాలని ఆదేశం**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ డైరీ) :** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ బుధవారం షాద్‌నగర్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసి నేరాలు, దర్యాప్తులు, కోర్టు వ్యవహారాలు, పరిపాలనా రికార్డులను సమగ్రంగా సమీక్షించారు. తనిఖీలో భాగంగా కార్యాలయ రికార్డులతో పాటు గ్రేవ్ (UI) కేసులు, ఎస్సీ/ఎస్టీ కేసులు, పెండింగ్ దర్యాప్తులు, మహిళలు మరియు పిల్లలపై నేరాలకు సంబంధించిన కేసులు, కోర్టు వ్యవహారాలు, ప్రివెంటివ్ పోలీసింగ్ రికార్డులను కమిషనర్ పరిశీలించారు. పెండింగ్ దర్యాప్తుల పురోగతి, ముఖ్యమైన కేసుల స్థితిగతులను సమీక్షించిన డా. తరుణ్ జోషి.. కేసుల దర్యాప్తును నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, కోర్టు కేసులపై సమర్థవంతమైన ఫాలోఅప్ కొనసాగించాలని సూచించారు. మహిళలు, పిల్లలు, ఇతర సున్నితమైన కేసులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రివెంటివ్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. పెండింగ్ కేసులను క్రమబద్ధంగా పర్యవేక్షిస్తూ అనవసర జాప్యం లేకుండా దర్యాప్తులను తార్కిక ముగింపుకు తీసుకురావాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో షాద్‌నగర్ జోన్ డీసీపీ శ్రీమతి చ. సిరిష, షాద్‌నగర్ ఏసీపీ




శ్రీ ఎస్. లక్ష్మీనారాయణతో పాటు ఏసీపీ కార్యాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలి





**-అధికారులను ఆదేశించిన ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి**

**ఒంగోలు,ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆదేశించారు. బుధవారం కందుకూరు, అద్దంకి డివిజన్లలోని రెవెన్యూ, సర్వే అధికారులకు కలెక్టరేట్లో నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆమె పాల్గొని వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రౌండ్ ట్రూతింగ్, ఈ-కేవైసీలో పురోగతి ఉండాలన్నారు. భూ యజమానుల సమక్షంలోనే రీ సర్వే నిర్వహించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలతో పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినందున క్షేత్రస్థాయిలో అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆమె చెప్పారు. డెడ్ లైన్ వరకూ వేచి చూడకుండా రీసర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. మండలాలవారీగా పురోగతిని ఈ సందర్భంగా ఆమె సమీక్షించారు. మ్యుటేషన్లు కూడా సకాలంలో జరగాలన్నారు. నిషేధిత 22(ఏ) జాబితాలో ఉన్న పట్టా భూములను పరిశీలించి త్వరగా క్లియరెన్స్ ఇవ్వాలన్నారు. 'మీకోసం' రెవెన్యూ అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని చెప్పారు. ఎక్కువ అర్జీలు వస్తున్న మండలాలవారీగా వచ్చే వారం నుంచి ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. ఈ సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమవంశీ, డిఆర్ఓ పి.వెంకటరమణ, అద్దంకి ఆర్డిఓ విజయ జ్యోతి కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, సర్వే శాఖ సహాయ సంచాలకులు రమణ, తహసీల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# చేయని తప్పుకు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు

**-ఆ రోజే వైసీపీ పతనం ప్రారంభమైంది**
**-రాష్ట్ర మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి**
**చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు మూడేళ్ళు పూర్తి**
**-కొండపిలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపిన మంత్రి**




**కొండపి,ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు బుధవారం కి మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా కొండపిలో కొవ్వొత్తులు వెలిగించి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలుగు ప్రజలందరికీ చీకటి రోజు, నేటికి సరిగ్గా 3 ఏళ్ల క్రితం ఇదే రోజున చేయని తప్పుకు నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబుని అక్రమ అరెస్టు చేశారు. ఆ రోజే వైసీపీ పతనం ప్రారంభమైంది. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు నిరసనలు తెలిపారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా కడిగిన ముత్యంలా చంద్రబాబు జైలు నుంచి బయటకి వచ్చారు. ఎప్పటికైనా నిజం గెలుస్తుందనేదానికి ఇదే నిదర్శనం. చంద్రబాబు అక్రమ అరెస్ట్ తోనే ప్రజలు వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఫ్యాన్ రెక్కలు విరిచారని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు.. బుక్‌లెట్ విడుదల

**-శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు**
**-నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు**
**-సెప్టెంబర్‌లో సాలకట్ల, -అక్టోబర్‌లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు**
**-ఉత్సవాల షెడ్యూల్ బుక్‌లెట్ ఆవిష్కరించిన టీటీడీ**
**-తిరుమల అన్నమయ్య భవనంలో విడుదల చేసిన చైర్మన్ బీఆర్ నాయుడు**
**-ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటన**



**తిరుమల,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఖరారు చేసింది. 2026 సంవత్సరానికి గాను సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఇప్పటి నుంచే ఏర్పాట్లను ముమ్మరం చేస్తోంది.

స్వామివారికి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు...

ఈ ఏడాది సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సెప్టెంబరు 15న సీఎం చంద్రబాబు స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

ఉత్సవాలకు సంబంధించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్

ఈ ఉత్సవాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, పాలకమండలి సభ్యులు బుధవారం తిరుమలలో ఆవిష్కరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశం సందర్భంగా ఈ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే వాహన సేవలు, ఇతర ముఖ్య కార్యక్రమాల వివరాలను భక్తులకు సులభంగా తెలియజేసేందుకు దీనిని రూపొందించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు.

**ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ..**

శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోందని స్పష్టం చేశారు. ఉత్సవాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా కూడా బ్రహ్మోత్సవాల వివరాలను పంచుకున్నారు. టీటీడీ ప్రకటనతో శ్రీవారి భక్తుల్లో బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది

# స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి...

**- మాజీ ముఖ్యమంత్రి జగన్**

**-అధికార దుర్వినియోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ శ్రేణులు నిలబడాలని పిలుపు**
**-సర్ ప్రక్రియలో 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని వెల్లడి**
**-స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా**



**తాడేపల్లి,అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఒక 'కురుక్షేత్ర సంగ్రామం' లాంటివని వైసీపీ అధినేత జగన్ అన్నారు. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల ప్రయోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ కార్యకర్తలు గట్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పేరిట చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల వెనుక స్థానిక ఎన్నికలను తప్పించుకునే కుట్ర ఉందనే అనుమానాలు ఉన్నాయన్నారు.

**ఇప్పటికే 44 లక్షల ఓట్లు గల్లంతు**

సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని ప్రభుత్వ వర్గాలే చెబుతున్నాయంటే, ఎన్నికలు ఏ రీతిలో సజావుగా జరుగుతాయో అర్థం చేసుకోవచ్చని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం పారదర్శక ఎన్నికలు సాధ్యం కావని... నిత్యం ఏదో ఒక డ్రామా ఆడుతూ, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు

**దౌర్జన్యాలు, అబద్ధాలు ఎల్లకాలం సాగవు**

గతంలో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను తీసుకెళ్లిన చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు అదే 23 సీట్లకు పరిమితం చేసి గుణపాఠం చెప్పారని గుర్తుచేశారు. దౌర్జన్యాలు, అబద్ధాలు ఎల్లకాలం సాగవని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు

# సస్పెన్షన్లతో గొంతు నొక్కలేరు.. ప్రజల కోసం పోరాటం ఆపలేరు! - డాక్టర్ మెతుకు ఆనంద్

**-న్యాయం కోరితే సస్పెండ్ చేస్తారా? ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా?**
**-హామీలపై నిలదీస్తే సస్పెండ్ చేస్తారా?**




ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై నిలదీస్తున్న BRS ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రంగా విమర్శించారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసుల వ్యవహారంపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా? ప్రజల సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరితే సస్పెండ్ చేస్తారా? కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తే సస్పెండ్ చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు.

"న్యాయం కోరితే సస్పెండ్ చేస్తారా? ఆడబిడ్డలకు న్యాయం చేయమంటే సస్పెండ్ చేస్తారా? ప్రజా సమస్యలపై మాట్లాడితే సస్పెండ్ చేస్తారా? ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా?" అని డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, 6 గ్యారంటీల అమలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్ హామీలు వంటి అంశాలపై అసెంబ్లీలో సమగ్ర చర్చ జరగాలని BRS డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో, ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షంగా దీ=ా బాధ్యత అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై దీ=ా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు, నిరసనలు చేపట్టింది.అదేవిధంగా 22-A అంశంపై చర్చకు అవకాశం కల్పించాలని కోరుతున్న సమయంలో కూడా ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సరికాదని డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.ఇటీవల అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాలపై మహిళా దీ=ా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించారంటూ BRS ఆరోపించింది. ఈ అంశంపై ప్రభుత్వం నివేదిక కోరినట్లు కూడా అసెంబ్లీలో ప్రకటించబడింది.అసెంబ్లీలో ప్రతిపక్షం ఉండేది ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి కాదు --- ప్రజల తరఫున ప్రశ్నించడానికి. ప్రజల సమస్యలను ప్రస్తావించే అవకాశం కల్పించడం, ప్రభుత్వ హామీలపై సమాధానం చెప్పడం అధికార పక్షం బాధ్యత అని డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఇదే నేపథ్యంలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న BRS గొంతును సస్పెన్షన్లతో అణచివేసే ప్రయత్నానికి నిరసనగా అసెంబ్లీ ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం వద్ద BRS ఎమ్మెల్యేలు ధర్నా నిర్వహించారు.

ప్రజల గొంతును సస్పెండ్ చేయలేరు.
ప్రశ్నించే హక్కును అణచలేరు.
హామీలపై సమాధానం చెప్పాల్సిందే.
ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిందే.

# మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలెక్షన్స్

**వనజ అప్డేట్స్ :రామన్నపేట జర్నలిస్ట్ డైరీ :** ఇంద్రపాలనగరం జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ గ్రౌండ్ లో రామన్నపేట మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి బాలబాలికల ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ సెలక్షన్ పోటీలకు ముఖ్యఅతిథులుగా తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సర్పంచ్ గర్ధాస్ విక్రమ్.యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో మండల విద్యాధికారి సురేందర్ రెడ్డి తో కలిసి పోటీలను ప్రారంభించారు,సర్పంచ్ విక్రమ్ మాట్లాడుతూ రామన్నపేట విద్యార్థులు జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపిక అయి ప్రథమస్థానం లో బహుమతి సాధించాలన్నారు, క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు చేసిన సర్పంచ్ విక్రమ్ కి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కే. శేఖర్, బి ఆర్ ఎస్ నాయకులు మందడి శ్రీధర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పెద్దబోయిన మణి, సరోజ, రేణుక, కొండ సాయి, చందు, కల్పనా, ఏఎంసి, మాజీ డైరెక్టర్ గర్ధాస్ కరుణాకర్, జిట్టబోయిన వెంకటేష్,మేకల నరేందర్,మాధం నాగేష్,రాధారపు శ్రీనివాస్,గ్రామ క్రీడాభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 'గణేష్' 'మండపాల' ఏర్పాటుకు ముందస్తు 'పోలీస్ అనుమతి' తప్పనిసరి

**-మండపాల వద్ద సీసీ కెమెరాలు, తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని పలు సూచనలు**

**-బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్**

**-పోలీస్, ప్రభుత్వ అధికారులు వినాయక విగ్రహాల కమిటీ సభ్యులతో ఎస్పీ ప్రత్యేక సమావేశం**







**బాపట్ల, జిల్లా బ్యూరో,జర్నలిస్ట్ డైరీ :** గణేష్ మండపాల ఏర్పాటుకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు, జిల్లాలోని సీఐలు, అగ్నిమాపక, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్అండ్బీ, మెరైన్ తదితర శాఖల అధికారులు, జిల్లాలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులతో జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎస్ఐలు పాల్గొన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక విగ్రహాల ఏర్పాటు, ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించే విధంగా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, కమిటీ సభ్యులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు, విగ్రహ నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ఉత్సవ సమితి నిర్వాహకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు పాటించాల్సిన నియమ నిబంధనలు మరియు యాక్షన్ ప్లాన్‌ను ఖరారు చేశారు.

**మండపాల నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు..**

-సింగిల్ విండో విధానంలో గణేష్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
-సంబంధిత శాఖలు, పోలీస్ అధికారుల అనుమతి పొందిన తర్వాతే మండపాన్ని ఏర్పాటు చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి. అనుమతి పత్రాన్ని మండపం వద్ద ప్రదర్శించాలి.
-ట్రాఫిక్, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగని ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలి.
-ఫైర్, అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలు ప్రయాణించే విధంగా మార్గం ఉండాలి.
-విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, తీగలు, స్తంభాల వద్ద మండపాలను ఏర్పాటు చేయకూడదు.
-మండపాల వద్ద ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు సిద్ధంగా ఉంచాలి.
-సిలిండర్లు, వంట సామాగ్రి, బాణసంచా ఉంచడం నిషిద్ధం.
-ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు, తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలి.
-మండపాల వద్ద మద్యం, జూదం, అసభ్య ప్రవర్తనకు తావు లేకుండా చూడాలి.
-ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతినేలా నినాదాలు, బ్యానర్లు, పాటలు ప్రదర్శించరాదు.
-సౌండ్ సిస్టమ్‌ను పరిమిత శబ్దంతో, అనుమతించిన సమయాల్లోనే వినియోగించాలి.

**ఊరేగింపు మరియు నిమజ్జన నిబంధనలు...**

-ముందుగా పోలీసులు అనుమతించిన సాంప్రదాయ మార్గాల్లోనే ఊరేగింపు సాగాలి. స్వయంగా మార్గాలను మార్చకూడదు.
-ఫిట్‌నెస్ అనుమతులు పొందిన తగిన వాహనాలను ఊరేగింపుల్లో వినియోగించాలి.
-లైసెన్స్, అనుభవం కలిగిన వ్యక్తినే వాహన డ్రైవర్‌గా నియమించాలి.
-మద్యం సేవించిన వారు ఊరేగింపు వాహనాన్ని నడపడం గానీ, వాహనంలో ఎక్కడం గానీ చేయరాదు. అది ప్రమాదకరం.
-రాత్రి 10:00 గంటల నుంచి ఉదయం 6:00 గంటల వరకు అధిక శబ్దంతో కూడిన డీజేలు/సౌండ్ సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషిద్ధం.
-నిర్దేశించిన ఘాట్లు/ప్రదేశాల్లో, నిర్ణీత సమయాల్లోనే నిమజ్జనం చేయాలి.
-మద్యం సేవించి నీటిలోకి దిగడం, లోతైన నీటిలోకి వెళ్లడం, ఈత కొట్టడం పూర్తిగా నిషిద్ధం.
-మహిళలు, పిల్లలు, వృద్ధులు మరియు దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
-బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో నిమజ్జనాలు ప్రమాదకరమైనందున సూర్యాస్తమయం లోపే నిమజ్జనాలు నిర్వహించాలి.
-సూర్యాస్తమయం తర్వాత నిమజ్జనాలు చేయరాదు.

**వివిధ శాఖల బాధ్యతలు- నిర్వహణ..**

-విద్యుత్ శాఖకు సంబంధించి మండపాల వద్ద ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించి ప్రమాదకరమైన వైరింగ్, వేలాడే తీగలను సరిచేయాలి.
-ఊరేగింపు మార్గాల్లో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తొలగించి, నిమజ్జన ఘాట్ల వద్ద సురక్షిత విద్యుత్/లైటింగ్ సౌకర్యం కల్పించాలి.
-అగ్నిమాపక శాఖకు సంబంధించి మండపాల్లో ఫైర్ సేఫ్టీ తనిఖీలు నిర్వహించి లోపాలను సరిదిద్దాలి.
-నిమజ్జనం రోజున ప్రధాన ఘాట్ల వద్ద ఫైర్ టెండర్లు, రెస్క్యూ బృందాలు, తగిన పరికరాలను సిద్ధంగా ఉంచాలి.
పంచాయతీ/మున్సిపల్ శాఖకు సంబంధించి...నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్ లు, లైటింగ్, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలి.నిమజ్జనం పూర్తయిన వెంటనే పూజా సామగ్రి, వ్యర్థాలను తొలగించి రోడ్లను శుభ్రం చేయాలి.
-ఆర్అండ్బీ శాఖకు సంబంధించి ఊరేగింపు, నిమజ్జన మార్గాల్లోని గుంతలు, రోడ్డు అవరోధాలు, చెట్ల కొమ్మలను తొలగించి రోడ్లకు మరమ్మతులు చేయాలి.
-వంతెనలు, కల్వర్టుల నిర్మాణ భద్రతను తనిఖీ చేసి రోడ్డు సేఫ్టీ సైన్ బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలి.
-పోలీస్ అధికారులకు జారీ చేసిన ఆదేశాల ప్రకారం... -ఎస్‌డీపీవోలు సున్నిత ప్రాంతాల్లో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించాలి.
-పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని వినాయక మండపాలకు సంబంధించిన అనుమతులను తనిఖీ చేయాలి.
-సున్నితమైన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలను గుర్తించి తగిన పికెట్లు, బందోబస్తు ఏర్పాటు చేయాలి.
-రౌడీషీటర్లు, గతంలో సమస్యలు సృష్టించిన వారిపై నిఘా ఉంచి ముందస్తు చర్యలు తీసుకోవాలి.
-ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ స్థలాలను ముందుగానే ప్రకటించాలి.
-అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాలకు నిరంతరాయంగా మార్గం ఉండేలా చర్యలు తీసుకోవాలి.
-విగ్రహాల తరలింపు వాహనాల డ్రైవర్ల లైసెన్సులు, సంబంధిత పత్రాలను తనిఖీ చేయాలి.
-స్థానిక సంస్థలు, ఫైర్, మెరైన్ పోలీసులతో కలిసి బారికేడింగ్, రెస్క్యూ బోట్లు, క్రేన్లు, శిక్షణ పొందిన ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలి.
-లోతైన నీటి ప్రాంతాల్లోకి భక్తులు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి.
-శబ్ద నిబంధనల ఉల్లంఘన, అనధికార మార్గాల్లో ఊరేగింపులు, విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

**వివిధ శాఖల సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి**

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, మున్సిపల్/పంచాయతీ, ఆర్అండ్బీ, వైద్య. ఆరోగ్య శాఖ, వాటర్ రిసోర్సెస్, మెరైన్ పోలీస్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

**నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు...**

గణేష్ పండుగను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.సదరు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు, జిల్లాలోని ఇతర సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోండి

**-మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత**

**-నూతన పెన్షన్ల దరఖాస్తుల ప్రక్రియపై అధికారులతో సమీక్ష.**

**-దరఖాస్తుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు**

**-ఈ నెల 16వ తేదీలోగా దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేయాలని ఆదేశం.**




**మార్కాపురం,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా అధికారులు పూర్తి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు.నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ, వివిధ శాఖలు పాటించాల్సిన విధివిధానాలు మరియు స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో చేపడుతున్న ఏర్పాట్లపై బుధవారం మార్కాపురం కలెక్టరేట్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులుతో కలిసి ఆమె ఈ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు.

**విధివిధానాలపై పూర్తి అవగాహన కల్పించాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సచివాలయాల్లో పనిచేస్తున్న డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు వెంటనే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, నూతన పెన్షన్ల నిబంధనలు మరియు దరఖాస్తు విధివిధానాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు.ధ్రువీకరణ పత్రాలు వేగవంతంగాజారీ చేయాలి...ఆదాయ, మరణ ధ్రువీకరణ పత్రాలు మరియు నో-మ్యారేజ్ సర్టిఫికెట్ల కోసం వచ్చే దరఖాస్తుదారులకు తహసీల్దార్లు ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా సర్టిఫికెట్లు అందించాలని సూచించారు.అదేవిధంగా దరఖాస్తుల స్వీకరణ సమయంలో ప్రజలు ఇబ్బంది పడకుండా స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో మంచినీరు, నీడ మరియు ఇతర కనీస సదుపాయాలు కల్పించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

**దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 16వ తేదీ నాటికి పూర్తి చేయాలి**

నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీ నాటికి విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను నిర్దేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివనారాయణ, డీఎల్‌పీవో పద్మావతి, జిల్లాలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమైన మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్

**-మళ్లీ అదే సెంటిమెంట్‌తో... జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు**

**-2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర ప్రారంభం**

**-బాపట్ల జిల్లా పర్చూరు కార్యకర్తల సమావేశంలో ప్రకటన**

**-2029 ఎన్నికలే లక్ష్యంగా రెండో విడత యాత్రకు వ్యూహరచన**

**-'ప్రజా సంకల్ప యాత్ర' సెంటిమెంట్‌నే మళ్లీ ఫాలో అవుతున్న జగన్**



**పర్చూరు(బాపట్ల జిల్లా), ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టత ఇచ్చారు.బుధవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు.

**గతంలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో...**

గతంలో అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించిన విషయం తెలిసిందే. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. ఆ యాత్ర 341 రోజుల పాటు ఏకధాటిగా సాగి, 3,648 కిలోమీటర్ల దూరం కొనసాగింది. 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగిసింది.ఈ యాత్రలో భాగంగానే ఆయన 'నవరత్నాలు' పథకాలను ప్రకటించారు. ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందన, యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా రూపొందించిన ఈ హామీలు 2019 ఎన్నికల్లో వైసీపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించాయి.

**మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా**

మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ ఈ రెండో పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2027లో యాత్ర ప్రారంభించి, ఎన్నికల వరకు దాదాపు రెండేళ్ల పాటు ప్రజల మధ్యే ఉండాలని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ వ్యూహరచన చేస్తున్నారు.

**త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్‌మ్యాప్**

త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్‌మ్యాప్‌పై స్పష్టత రానుంది. మొత్తం మీద 2029 ఎన్నికల సమరానికి జగన్ ఇప్పటినుంచే 'పాదయాత్ర 2.వో'తో సిద్ధమవుతున్న సంకేతాలు పంపారు

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# 53 రోజులు జైల్లో చంద్రబాబు
# 53 కొవ్వొత్తులు వెలిగించిన నారా లోకేశ్

**-చంద్రబాబు అరెస్టు జరిగి బుధవారం నాటికి మూడేళ్లు పూర్తి**

**-'నిజం గెలిచింది' నినాదంతో నిరసన తెలిపిన నారా లోకేశ్**

**-53 రోజుల నిర్బంధానికి గుర్తుగా 53 కొవ్వొత్తులు వెలిగింపు**

**-జగన్ కుట్రపూరితంగా తప్పుడు కేసు పెట్టారని లోకేశ్ ఆరోపణ**

**-ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్**





**ఉండవల్లి, అమరావతి, ఏపీ బ్యూరో :** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి బుధవారం నాటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నిరసన తెలిపారు. 'నిజం గెలిచింది' అనే నినాదంతో ఉండవల్లిలోని తన నివాసంలో 53 కొవ్వొత్తులు వెలిగించి, నాటి ఘటనను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

జగన్ రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా తప్పుడు కేసు బనాయించారు

ఈ సందర్భంగా నారా లోకేశ్ స్పందిస్తూ.. మూడేళ్ల క్రితం ఇదే రోజున నాటి ముఖ్యమంత్రి జగన్ రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా తప్పుడు కేసు బనాయించి చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేయించారని ఆరోపించారు. ఆ కేసులో చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించారని ఆయన పేర్కొన్నారు. ఆ చీకటి రోజులకు గుర్తుగా, నాటి నిర్బంధాన్ని నిరసిస్తూ 53 కొవ్వొత్తులు వెలిగించినట్లు లోకేశ్ వివరించారు.

**ప్రజాస్వామ్యానికే చీకటి రోజు**

నాటి సంఘటన ప్రజాస్వామ్యానికే చీకటి రోజు అని, అయితే చివరికి నిజమే గెలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రజల ఆశీర్వాదంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడమే దీనికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు

## ప్రతి వారం ప్రజల మధ్యనే ఉంటా... సీఎం చంద్రబాబు

-కోనసీమ జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభ

-సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు

-గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

-16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించినట్టు వెల్లడి

-భూమికి పూర్తి భద్రత కల్పించేలా రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు

-రూ.240 కోట్లతో ఈపీడీసీఎల్ గ్రిడ్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన

**పి.గన్నవరం(కోనసీమ జిల్లా), ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు మూల మంత్రాలతోనే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సచివాలయానికి పరిమితమై పనిచేయడం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపడమే అసలైన సుపరిపాలన అని, దానికోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలోని మాచవరం పందువారిపేటలో బుధవారం నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి వారం ప్రజల వద్దకే వస్తున్నానని, వారి బాగోగులు తెలుసుకుంటూ పాలన సాగిస్తున్నానని తెలిపారు.

**ప్రతినెలా ఒకటో తేదీన పేదల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్..**

ప్రతినెలా ఒకటో తేదీన పేదల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నానని సీఎం గుర్తు చేశారు. అలాగే, ప్రతి నెలా మూడో శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో, నాలుగో శనివారం పీ4 (ప్రజలు, ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యం) కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితేనే సంపద సృష్టి జరుగుతుందని, తద్వారా ప్రజలంతా గౌరవంగా జీవించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

మీ భూమి - మీ హక్కు' ద్వారా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం ద్వారా రైతులకు, యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని సీఎం తెలిపారు. భూమిపై యజమానులకు తిరుగులేని హక్కులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత పాలకులు తమ ఐదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని, రికార్డులను తారుమారు చేసి ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్రమాదకర చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా ఇచ్చిందని గుర్తుచేశారు.

**రీసర్వే పేరుతో గత ప్రభుత్వం చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు**

"రీసర్వే పేరుతో గత ప్రభుత్వం చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములపై కూడా తమ ఫొటోలు వేసుకున్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. తమకు ఇష్టం లేని వ్యక్తుల భూములను, ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అందుకే ఇప్పుడు పటిష్ఠమైన రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ఎక్కడా అవకతవకలకు తావులేకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, ఈ-కేవైసీ, క్యూఆర్ కోడ్ వంటి భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నాం"అని చంద్రబాబు వివరించారు.

**భూమికి సంపూర్ణ భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ అజెండా అన్న సీఎం**

భూమికి సంపూర్ణ భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి, 36 లక్షల మందికి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 8,582 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి మొత్తం 56 లక్షల పాస్ పుస్తకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యూటేషన్ సేవలు అందుబాటులోకి తెచ్చామని, వారసత్వ భూముల విభజనలో స్టాంప్ డ్యూటీని కేవలం రూ.1000కి పరిమితం చేయడం ద్వారా 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చామని చెప్పారు.

**రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించి లక్షలాది మందికి ఊరటనిచ్చాం**

గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించి లక్షలాది మందికి ఊరట కల్పించామని అన్నారు. శెట్టిపల్లి కంగుంది, వట్టిచెరుకూరు, ముదినేపల్లి వంటి ప్రాంతాల్లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న 244 కీలక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించామని తెలిపారు.

**22ఏ నిషేధిత భూముల సమస్యను కూడా పరిష్కరిస్తున్నాం..**

అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురంలో బ్రిటిష్ కాలం నాటి (1908) 22ఏ(1) నిషేధిత భూముల సమస్యను కూడా పరిష్కరిస్తున్నామని, దీని ద్వారా 1410 మందికి చెందిన 56.37 ఎకరాల భూమికి విముక్తి కల్పిస్తున్నామని ప్రకటించారు. "గొడ్డలి పార్టీ తారుమారు చేసిన రికార్డులను ప్రక్షాళన చేసి భూ సమస్యలను కొలిక్కి తెస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు.

**భూమి భద్రతతో పాటు నీటి భద్రతకు కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది**

భూమి భద్రతతో పాటు నీటి భద్రతకు కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం అన్నారు. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ, గోదావరి నుంచి వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో వృథాగా కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ కక్షతో కాంట్రాక్టర్‌ను మార్చడం వల్లే పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు ఆలస్యమైందని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఢిల్లీలో సంజీవనిలా పనిచేసిందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నామని చెప్పారు.

**శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి...**

ఈ సందర్భంగా, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) రూ.240 కోట్ల వ్యయంతో చేపట్టిన గ్రిడ్ ఆధునీకరణ, 3-ఫేజ్ విద్యుత్ సరఫరా పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీశ్, స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల

**-ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం**


**-ఫొటోలతో కూడిన పూర్తిస్థాయి ఓటర్ల జాబితాలను తక్షణమే సిద్ధం చేయాలి**

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్**

**-సెప్టెంబర్ 11న ఫొటో సహిత ఓటర్ల జాబితా ప్రదర్శన**

**-15వ తేదీన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా రూపకల్పన**

**-19న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా రూపకల్పన**



**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం వడివడిగా అడుగులు వేస్తోంది. రాబోయే ఎన్నికలకు సంబంధించి ఫొటోలతో కూడిన పూర్తిస్థాయి ఓటర్ల జాబితాలను తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎటువంటి లోపాలకు తావులేకుండా పక్కాగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

**ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలు...**

-సెప్టెంబర్ 11: ఫొటో సహిత ఓటర్ల జాబితాల ప్రదర్శన

-సెప్టెంబర్ 14: పోలింగ్ కేంద్రాల ముసాయిదా (ఐత్థుట్) జాబితా రూపకల్పన

-సెప్టెంబర్ 15: పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అధికారిక ప్రచురణ

-సెప్టెంబర్ 15, 16: పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, మార్పులు-చేర్పుల వినతుల స్వీకరణ

-సెప్టెంబర్ 16: రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల కమిషన్ అధికారుల సమన్వయ సమావేశం

-సెప్టెంబర్ 18: పోలింగ్ స్టేషన్ల జాబితాకు జిల్లా కలెక్టర్ల ఆమోదం

-సెప్టెంబర్ 19: ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణద

# తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసన చావుడప్పు ర్యాలీ




**హయత్ నగర్ సెప్టెంబర్ 09జర్నలిస్ట్ డైరీ :** స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా కుంట్లూరు లోని చావుడప్పు ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నేతలు...


అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట్లూర్ లో చావు డప్పుతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేసి హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గ్యారాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పోలీసుల చొక్కాలు పట్టుకుని దాడికి దిగడం సరైన చర్య కాదని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులకు దళితుల పట్ల చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అక్కసుతో దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అక్రమాలు, స్కామ్‌లను వెలికితీసి ప్రజల ముందుకు తీసుకువస్తామని గ్యారాల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి,, భాస్కరాచారి, భీమగోని భాస్కర్, సిద్ధాంతి కృష్ణ రెడ్డి, రాజ్ కుమార్, పాల్గొన్నారు

# సెప్టెంబర్ 12 న రంగారెడ్డి జిల్లాలో జాతీయ లోక్ అదాలత్

**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 09 జర్నలిస్ట్ డైరీ** రంగారెడ్డి జిల్లా లోని వివిధ న్యాయస్థానాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరంగా పరిష్కరించేందుకు 12-09-2026న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తెలిపింది.

జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి జిల్లాలోని వివిధ న్యాయస్థానాల పరిధిలో మొత్తం 33 బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ బెంచీల ద్వారా రాజీ పడదగిన పెండింగ్ కేసులతో పాటు ప్రీ-లిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ జిల్లా ఒ సెషన్స్ జడ్జి శ్రీ ఎ. కర్ణ కుమార్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా ఇరు పక్షాల పరస్పర అంగీకారంతో కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు వివాదాలకు సత్వర పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు కక్షిదారులు ముందుకు రావాలని ఆయన కోరారు.






జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ పి. పవన్ కుమార్ మాట్లాడుతూ, 12-09-2026న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి జిల్లాలోని వివిధ న్యాయస్థానాల పరిధిలో మొత్తం 33 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ వాహన ప్రమాద పరిహార, కుటుంబ వివాదాలు, బ్యాంకింగ్ తదితర రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కక్షిదారులు, న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

# డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీని కలిసిన మాజీ కార్పొరేటర్ శ్రీ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



**వనస్థలిపురం సెప్టెంబర్ 09 జర్నలిస్ట్ డైరీ :** వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ని కలిసి వనస్థలిపురం డివిజన్‌లోని పలు కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డివిజన్‌లోని కొన్ని కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కాలనీవాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వనస్థలిపురం డివిజన్‌కు అవసరమైన డ్రైనేజీ పనులను మంజూరు చేసి, సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ని కోరారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం, కాలనీలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయడమే తమ లక్ష్యమని రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

**- హద్దులు దాటితే చర్యలు తప్పవు సీఐ టి. రాము, ఎస్సై శివకుమార్**





**చండూరు జర్నలిస్ట్ డైరీ :సెప్టెంబర్ 9** :గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో హద్దులు దాటి ప్రవర్తిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని చండూరు సీఐ టి.రాము, హెచ్చరించారు. బుధవారం చండూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ శివ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల శాంతి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, ఉత్సవాల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.ప్రతి ఉత్సవ కమిటీ పోలీసు శాఖ విధించిన పరిమితులకు లోబడి మాత్రమే నడుచుకోవాలని తేల్చిచెప్పారు.మండలంలోని అన్ని గణేష్ ఉత్సవ కమిటీలు వినాయక నిమజ్జన ప్రక్రియను గరిష్టంగా 11 రోజుల్లోపే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.పోలీసు శాఖ అధికారిక వెబ్సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని ముందస్తు అనుమతి పొందిన మండపాలకే ఉత్సవాల నిర్వహణకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.మండపాల వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే కాలయాపన చేయకుండా వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు.ప్రజా సౌకర్యార్థం, భద్రత దృష్ట్యా పోలీసు యంత్రాంగం విధించిన నిబంధనలను ప్రతీ ఒక్కరూ తూచా తప్పక పాటించాలని ఆయన ఆదేశించారు.ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ముగించేందుకు కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ పాలకవర్గం, మండల ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల సర్పంచులు, పోలీస్ సిబ్బంది, పలు గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బిడ్డల పాదముద్రలను పసుపు నీళ్లతో కడిగిన కేసీఆర్ - దళితులంటే అంత చిన్నచూపా

**- నోముల ప్రవీణ్**
**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు**



**జర్నలిస్ట్ డైరీ : రామన్నపేట** నిన్న డప్పు చప్పుళ్లతో, ఆత్మగౌరవ నినాదాలతో కేసీఆర్ ఫామ్ హౌస్ వైపు కదిలిన దళిత జాతి బిడ్డల పాదముద్రలను ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో పసుపు నీళ్లతో కడిగారనే వార్త రాష్ట్రవ్యాప్తంగా దళిత సమాజంలో ఆగ్రహ జ్వాలలు రేపుతోంది,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు చేసిన దళిత వ్యతిరేక వ్యాఖ్యలకు నిరసనగా, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాలు, కాంగ్రెస్ శ్రేణులు నిన్న ఎర్రవెల్లి ఫామ్ హౌస్ పైకి దండెత్తారు. పోలీసులు వారిని అడ్డుకున్నా, డప్పులతో, నినాదాలతో తమ ఆవేదనను వినిపించారు,అయితే ఆ దళిత బిడ్డలు వెనుదిరిగిన వెంటనే, వారి పాదముద్రలు పడిన చోట పసుపు నీళ్లతో కడిగినట్లుగా వస్తున్న వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది నిజమైతే ఇంతకంటే దారుణం, ఇంతకంటే అవమానం మరొకటి ఉండదని దళిత మేధావులు మండిపడుతున్నారు,తెలంగాణ తెచ్చింది దళితులమే, కొట్లాడింది మేమే అని చెప్పుకునే కేసీఆర్, దళితులను ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి, దళితబంధు పేరుతో మోసం చేసి, ఇప్పుడు ఏకంగా దళితుల పాదముద్రలను పసుపు నీళ్లతో కడిగే స్థాయికి దిగజారాడా? అని ప్రశ్నిస్తున్నారు,ఇది కేవలం పసుపు నీళ్లతో కడగడం కాదు, తెలంగాణలోని 30 లక్షల దళిత కుటుంబాల ఆత్మగౌరవాన్ని కడిగేయడమేనని, దళితులంటే కేసీఆర్ కు ఎంత చిన్నచూపో ఈ ఘటనతో మరోసారి బయటపడిందని దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,ఈ ఘటనపై కేసీఆర్, కేటీఆర్ లు వెంటనే దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ జిల్లా నాయకులు నోముల ప్రవీణ్ తెలిపినారు.

# శిక్ష రత్నా-2026 అవార్డు గ్రహీత గూడపురి ప్రసాద్

**హరి యూనివర్సిటీ నిర్వహించిన శిక్ష రత్నా అవార్డులు**




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 09 జర్నలిస్ట్ డైరీ :**
శిక్ష రత్నా-2026 అవార్డు గ్రహీత గూడపురి ప్రసాద్
హరి యూనివర్సిటీ నిర్వహించిన శిక్ష రత్నా అవార్డుల కార్యక్రమంలో బాటసింగారం SR కళాశాల జోనల్ ఇంచార్జి గూడపురి ప్రసాద్ కు లభించింది. ఇంటర్మీడియట్ విద్యార్థులకు 18 సంవత్సరాలు చేసిన సేవను గుర్తించి ఆయనకు ఈ అత్యున్నత పురస్కారం అందించి ఉత్తమ టీచర్గా గౌరవించడం జరిగింది. విద్యారంగం లో తాను చేసిన సేవను గుర్తించి తనకు ఈ విద్యారత్నా అవార్డు భాహుకనించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గూడపురి ప్రసాద్ తెలిపారు.

# ఎన్నారైల అండతోనే గెలిచాం.. చంద్రబాబు అరెస్ట్ సమయంలో కొండంత బలమిచ్చారు...

## నారా లోకేశ్

**-ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో ఎన్నారైల కృషి మరువలేనిదన్న మంత్రి లోకేశ్**
**-తెలుగుజాతిని ప్రపంచంలో నెం.1గా నిలిపే బాధ్యతను సమిష్టిగా తీసుకుందామని పిలుపు**
**-చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు మూడేళ్లు పూర్తి**
**-నిరసనలకు పిలుపు**
**2029 ఎన్నికల్లోనూ ఎన్డీయేను గెలిపించాలి**
**-ఈ బాధ్యత అందరిపై ఉందని స్పష్టీకరణ**



**మంగళగిరి, అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :**
రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుని, పెట్టుబడులకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలన్న లోకేశ్ 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పడటంలో ప్రవాస తెలుగువారి (ఎన్నారై) పాత్ర మరువలేనిదని, వారి అండతోనే తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలుగుజాతిని ప్రపంచ యవనికపై నంబర్ వన్ స్థానంలో నిలిపే బాధ్యతను అందరం కలిసికట్టుగా తీసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో కూడా ఎన్డీయే కూటమిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.

**ఎన్నారై టీడీపీ సెంట్రల్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో మంత్రి లోకేష్**

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఎన్నారై టీడీపీ సెంట్రల్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యయ్యారు. ఈ సందర్భంగా, నూతనంగా ఎన్నికైన సభ్యులతో ఎన్నారై సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. గ్లోబల్ ఎన్నారై టీడీపీ అధ్యక్షుడిగా డాక్టర్ పి. గురురాజా బాధ్యతలు చేపట్టారు.

**2024 ఎన్నికల్లో ఏడుగురు ఎన్నారైలకు టీడీపీ అవకాశం**

ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రపంచంలో తెలుగువారు లేని దేశం లేదు. ఏ దేశానికి వెళ్లినా కనీసం 20 మంది తెలుగువాళ్లు మనకు కనిపిస్తారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్. ఆయన రాజకీయాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి, చదువుకున్న వారికి, మేధావులకు అవకాశాలు కల్పించారు. ఆయన ఆశయాలను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో 50 శాతం స్థానాల్లో యువత గెలుపొందగా, ఏడుగురు ఎన్నారైలకు టీడీపీ అవకాశం కల్పించింది. వారిలో పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి కావడం మనందరికీ గర్వకారణం" అని వివరించారు.

**అమరావతి ఉద్యమానికి ఎన్నారైలు అండగా నిలిచారు.**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని చూశారు. ఆనాడు అమరావతి ఉద్యమానికి ఎన్నారైలు అండగా నిలిచారు. వారిపై అక్రమ కేసులు పెట్టినా భయపడలేదు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు 50 దేశాల్లోని 200 నగరాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించి తమ గళాన్ని వినిపించారు. ఆ సమయంలో 'మనకు ఈ రాజకీయాలు అవసరమా' అని నా భార్య బ్రహ్మణి నన్ను ప్రశ్నించింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మీరు నిర్వహించిన 'ఐయామ్ విత్ సీబీఎన్' కార్యక్రమం మా కుటుంబానికి కొండంత బలాన్నిచ్చింది. మళ్లీ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పాన్ని బలపరిచింది. ఎంతోమంది ఎన్నారైలు వేల డాలర్లు ఖర్చుపెట్టుకుని ఓటు వేయడానికి రాష్ట్రానికి వచ్చారు. ఉద్యోగాలకు సెలవులు పెట్టి గ్రామాల్లో తిరిగి ప్రజలను చైతన్యపరిచారు. మీ కృషితోనే ఈ రోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడింది" అని లోకేశ్ భావోద్వేగంగా ప్రసంగించారు.

**ఎన్నారైలు అంటే 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్**

ఎన్నారైలు అంటే 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్' అని అభివర్ణించిన లోకేశ్, వారు మంచి ఉద్యోగాలు చేస్తున్నా నమ్ముకున్న పార్టీ కోసం, తెలుగుజాతి కోసం నిలబడ్డారని ప్రశంసించారు. "విదేశాల్లో ఉంటూ కూడా మీ పిల్లలకు అద్భుతమైన తెలుగు నేర్పిస్తున్నారు. సొంత గ్రామాలపై మమకారం, సేవాభావంతో మీరు చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మీ నిబద్ధతకు హృదయపూర్వక నమస్కారాలు" అని అన్నారు.

**టీడీపీ అధికారంలో ఉన్నా, లేకపోయినా తెలుగువారికి అండగా..**

టీడీపీ అధికారంలో ఉన్నా, లేకపోయినా తెలుగువారికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఉత్తరాఖండ్ వరదలు, ఉక్రెయిన్ యుద్ధం, నేపాల్ సంక్షోభం సమయంలో ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసి తెలుగువారిని సురక్షితంగా స్వస్థలాలకు చేర్చిన ఘనత చంద్రబాబుదని తెలిపారు.

**దొంగ కేసు పెట్టి చంద్రబాబును అక్రమంగా అర్ధరాత్రి అరెస్ట్ చేశారు**

చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయిందని లోకేశ్ గుర్తు చేశారు. "దొంగ కేసు పెట్టి అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అన్నారు, తర్వాత రూ.300 కోట్లు, చివరికి రూ.3 కోట్లకు తగ్గించారు. కానీ ఒక్క రూపాయి అవినీతిని కూడా నిరూపించలేకపోయారు. ఐటీ, ఈడీ, కోర్టులు క్లీన్‌చిట్ ఇచ్చాయి. ఆయన ఏ తప్పూ చేయలేదు. ఆయన అభివృద్ధి చేసిన ప్రాంతంలోనే ఆయన్ను జైల్లో నిర్బంధించారు. ఆ 53 రోజులు మనమంతా పోరాడాం. ఆ అక్రమ నిర్బంధానికి గుర్తుగా ఈ రోజు రాత్రి అందరూ తమ ఇళ్లలో 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలపాలి" అని పిలుపునిచ్చారు.


**ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చొరవ చూపాలన్న లోకేశ్**

ఎన్నారైలు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, తాము పనిచేస్తున్న కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చొరవ చూపాలని లోకేశ్ కోరారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధిలో ఎన్నారైలు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ఎన్నారై సభ్యత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ 'మై టీడీపీ యాప్' ద్వారా అనుసంధానం కావాలని సూచించారు.

**కష్టపడిన వారికే పదవులు ఇవ్వాలి"**

ఏ దేశంలో పది మంది తెలుగువారు ఉన్నా అక్కడ ఎన్నారై టీడీపీ కమిటీ ఉండాలి. రాబోయే 30 రోజుల్లో కమిటీల నియామకాన్ని పూర్తిచేయాలి. కష్టపడిన వారికే పదవులు ఇవ్వాలి" అని దిశానిర్దేశం చేశారు

# బంగ్లాదేశ్‌లో హిందువులపై మళ్లీ అఘాయిత్యాలు..



**ఢాకా:జర్నలిస్ట్ డైరీ :**
బంగ్లాదేశ్ లో మైనారిటీలపై దాడులు ఆందోళనకరంగా మారుతున్న వేళ వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు దారుణ హత్యకు గురయ్యారు. మృతుల్లో ఓ మహిళ కూడా ఉన్నారు. తాజా ఘటనలతో హిందూ మైనారిటీల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నౌగావ్ జిల్లా మహాదేవ్‌పూర్ లో 45 ఏళ్ల హిందూ స్వర్ణకారుడు అలీఫ్ చంద్ర దత్తా హత్యకు గురయ్యాడు.అలీఫ్ చంద్ర దత్తా సోమవారం రాత్రి 8.30 గంటలకు మహాదేవ్‌పూర్ బజార్‌లోని తన నగల దుకాణం నుంచి ఇంటికి బయలుదేరాడు. రాత్రి 9 గంటల సమయంలో దులాల్‌పారా ప్రాంతంలోకి రాగానే కొందరు దుండగులు అతడిని అడ్డుకున్నారు. పదునైన ఆయుధంతో దాడి చేశారు. అనంతరం అతడి వద్ద ఉన్న బంగారం, 7 లక్షల బంగ్లాదేశీ టాకాలను దోచుకుని పారిపోయారు. తీవ్రంగా గాయపడిన దత్తాను కుటుంబసభ్యులు, స్థానికులు రాజ్‌షాహీ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దత్తా మృతిచెందారు. ఇది కేవలం దోపిడీ ఘటననా..? మరేదైనా కక్ష ఉందా..? అన్నది ఇంకా తేలలేదని మహాదేవ్‌పూర్ పోలీసులు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఇక కాక్స్‌బజార్ జిల్లా మహేశ్‌ఖాలీ ఉపజిల్లాలో 45 ఏళ్ల హిందూ మహిళ రాణి సుశీల్ హత్యకు గురైంది. సోమవారం రాత్రి 7.30 గంటల సమయంలో హోనాక్ యూనియన్‌లోని తన ఇంట్లో ఆమె వంట చేస్తోంది. దొంగతనం కోసం ఓ గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. అతడిని గమనించిన రాణి కేకలు వేయడంతో ఆమె ముఖాన్ని పట్టుకుని పలుమార్లు కత్తితో పొడిచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను చకారియా ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటి తర్వాత మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనలకు కొన్ని రోజుల ముందే రంగ్‌పూర్‌లో రిటైర్డ్ హిందూ ఉపాధ్యాయుడు గణపతి చక్రవర్తి, ఆయన కుటుంబంలోని మరో ముగ్గురు హత్యకు గురయ్యారు. బంగ్లాదేశ్‌లో హిందువులతోపాటు ఇతర మైనారిటీలపై దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో.. తాజాగా జరిగిన

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465